APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను
స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు
కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.
స్ఫూర్తి పత్రిక Voice of Truth
గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.
ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.
ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :80 | పేజీలు : 04 వెల రూ. 2/- | ఆదివారం 17-05-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 80 | PAGES : 04 PRICE : 2 | SUNDAY, 17 MAY 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

## పవన్ పార్టీ పెట్టింది సీఎం అవ్వడనికి కాదు..
## ఆ విషయం మాకు ఎప్పుడో తెలుసు



- నటుడు విజయ్‌తో పోలికపై స్పందించిన పవన్ కల్యాణ్
- ఒంటరిగా పోటీ చేస్తే ఓడించారని పవన్ వ్యాఖ్య
- పవన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన అంబటి రాంబాబు
- పవన్ పార్టీ పెట్టింది సీఎం అవ్వడానికి కాదన్న అంబటి
- ప్రజలకు ఇప్పుడే నిజం తెలుస్తోందంటూ విమర్శ

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేత అంబటి రాంబాబు ఘాటు విమర్శలు చేశారు. పవన్ తన పార్టీని సీఎం అవ్వడానికి పెట్టలేదని, మరొకరిని సీఎం చేయడానికి పెట్టారని తమకు మిగతా 2లో

## ఏపీలో పెట్రోల్,డీజిల్‌పై 31 శాతం
# అధిక వ్యాట్ వసూలు సిగ్గుచేటు

అత్యధిక ఇంధనం ధరలు ఏపీలో ఉండటమా అడ్వాన్స్‌డ్ ఆంధ్రప్రదేశ్ అంటే ?
VAT పేరుతో జనాలను బాదడమా దేశానికి ఏపీ రోల్ మోడల్ ?
సెస్ ల పేరుతో జనాల పర్సులు ఖాళీ చేయడమా విజన్ ఆంధ్రప్రదేశ్ ?
పొదుపు మంత్రం సరే.. మరి వ్యాట్ దోపిడీ సంగతేంటి చంద్రబాబు గారు ?



మోడీ గారి సొంత రాష్ట్రం గుజరాత్ లో లీటర్ డీజిల్ ధర రూ . 93.75 పైసలు. NDA లో పెద్దన్న పాత్ర పోషించే రాష్ట్రం ఏపీలో డీజిల్ ధర రూ 101.24 పైసలు. పక్కరాష్ట్రం తమిళనాడుతో పోల్చినా రూ. 10 రూపాయలు అదనం. కర్ణాటకతో రూ . 7, తెలంగాణ, కేరళతో చూసినా రూ. 4 రూపాయలు ధరాభారం. అధిక వ్యాట్ , అడిషనల్ వ్యాట్ పేరుతో ఏటా ప్రజలపై పడుతున్న అదనపు భారం అక్షరాల 10 వేల కోట్లు. ఆదాయం పెంపు మార్గాలని 2014 నుంచి ,ఇప్పా,"జూ ప్రభుత్వాలు ముక్కుపిండి వసూలు చేయడం దుర్మార్గపు చర్య. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి మిగతా 2లో

## మూడో బిడ్డ పుడితే రూ.30వేలు,
# నాలుగో బిడ్డ పుడితే రూ.40వేలు

స్వచ్ఛాంధ్ర ఉద్యమం.. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రారంభం
నా జీవితాశయం ఇదే.. ఈ నాలుగు కార్యక్రమాలే నా ప్రాధాన్యం
అవార్డుల అభినందనలు.. నరసన్నపేటకు వరాలు
ఉత్తరాంధ్ర నుంచి వలసలు కాదు.. ఉత్తరాంధ్రకే వలసలు రావాలి
లెక్కలతోనే నా పాలన.. అధికారులకు మార్కులు, క్లాసులు
ఉత్తరాంధ్రకే వలసలు రావాలి. ఇదే నా సంకల్పం"

- పరిశుభ్రత, పేదరిక నిర్మూలన, జనాభా పెరుగుదల, భూ రికార్డుల ప్రక్షాళనే తన ప్రాధాన్యతలని స్పష్టం చేసిన సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు
- ఉత్తరాంధ్ర నుంచి వలసలు పోవద్దు, ఉత్తరాంధ్రకే వలసలు రావాలన్నదే తన సంకల్పమని వెల్లడి
- గత ప్రభుత్వ పాలనను 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణిస్తూ, విధ్వంసానికి, అభివృద్ధికి ఉన్న తేడాను గమనించాలని ప్రజలకు పిలుపు
- నరసన్నపేట నియోజకవర్గానికి పలు అభివృద్ధి పనులను మంజూరు చేస్తూ వేదికపై నుంచే హామీ
- శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు.



శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' ప్రజా వేదిక కార్యక్రమం లో ముఖ్యమంత్రి చంద్ర బాబు తన ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. తన మనసుకు దగ్గరైన నాలుగు కార్యక్రమాలే మిగతా 2లో

## కోట్లాది మంది భారతీయుల నమ్మకం
## నన్ను అలసిపోనివ్వదు: ప్రధాని మోదీ..



- విదేశాల్లో ఉన్న విషయాన్ని మర్చిపోయా.. సొంత దేశంలో ఉత్సవానికి హాజరైనట్టుగా ఉంది: మోదీ
- నెదర్లాండ్స్ లోని ది హేగ్ లో ప్రవాస భారతీయుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మోదీ

ఢిల్లీ: భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే మిగతా 2లో

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమి...
# భవితరాలకు ఆరోగ్యానిద్దాం

### ప్రకృతి వ్యవసాయంతో మేలు

- మన ఇంటి నుంచి, మన గ్రామ నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దామని, కాలుష్యాన్ని నివారించి, భావితరాలకు ఆస్తులే కాదు ఆరోగ్యాన్ని కూడా ఇద్దామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు.
- పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ కవర్లను, వస్తువుల వాడాకానికి దూరంగా ఉండాలని అన్నారు. చెత్త మీద పన్ను రద్దు చేసి, అదే చెత్తతో సంపద సృష్టిస్తున్న ఘనత సీఎం చంద్రబాబునాయుడిదన్నారు.



మన ఇంటి నుంచి, మన గ్రామ నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దామని, కాలుష్యాన్ని నివారించి, భావితరాలకు ఆస్తులే కాదు ఆరోగ్యాన్ని కూడా ఇద్దామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి మిగతా 2లో

## ఆదాయం తగ్గడం సంపద సృష్టా..:
# చంద్రబాబు పాలనపై జగన్ ప్రశ్నల వర్షం

### ఉపాధి శ్రామికుల దుర్మరణం బాధాకరం - వైయస్ జగన్

- కాకినాడ రూరల్ మండలం పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళా ఉపాధి శ్రామికులు మృతి చెందడం తీవ్ర విషాదకరమని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ అన్నారు.
- పని ప్రదేశంలో ఉపాధి శ్రామికులు మస్టర్ రోల్ నమోదు చేయించుకునేందుకు నిలబడిన సమయంలో వేగంగా వచ్చిన టిప్పర్ వాహనం ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకోవడం కలచివేసిందన్నారు.



కాకినాడ రూరల్ మండలం పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళా ఉపాధి శ్రామికులు మృతి చెందడం తీవ్ర విషాదకరమని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ అన్నారు. పని ప్రదేశంలో మిగతా 2లో

## 'అతడు ఇకపై ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు'


- ఐసిస్ నంబర్ 2 ఉగ్రవాది అల్-మినుకి హతమైనట్లు ప్రకటించిన ట్రంప్!
- ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ ఉగ్రవాద సంస్థలో రెండవ అత్యున్నత కమాండర్ అయిన అబూ-బిలాల్ అల్-మినుకిని అమెరికా, నైజీరియా బలగాలు ఉమ్మడి ఆపరేషన్‌లో విజయవంతంగా మట్టుబెట్టాయని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.



ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ ఉగ్రవాద సంస్థలో రెండవ అత్యున్నత కమాండర్ అయిన అబూ-బిలాల్ అల్-మినుకిని అమెరికా, నైజీరియా బలగాలు మిగతా 2లో

## మే 19న చైనా వెళ్లనున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చైనాలో పర్యటించనున్నారు.
- మే 19, 20వ తేదీల్లో ఆయన పర్యటన కొనసాగుతుంది. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ఆయన భేటీ కానున్నారు.



మాస్కో: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ . చైనాలో పర్యటించనున్నారు. మే 19, 20వ తేదీల్లో ఆయన పర్యటన కొనసాగుతుంది. చైనా అధ్యక్షుడు మిగతా 2లో

## అపచారాల నిలయంగా తిరుమల
# అనుకూల మీడియా మౌనం



- శ్రీవాణి కాదు అది 'చంద్రవాణి'.
- కలియుగ వైకుంఠంలో రూ. 400 కోట్ల దేవుడి సొమ్ము లూటీ
- శ్రీవాణి టికెట్లను 'చంద్రవాణి'గా మార్చిన కూటమి ప్రభుత్వం.
- ఆన్‌లైన్ మాయాజాలంతో ఒక్క నిమిషంలో 800 టికెట్లు మాయం

కలియుగ వైకుంఠమైన తిరుమలను కూటమి ప్రభుత్వం దళారులు, తమ తాబేదార్లకు వందల కోట్ల దందా కేంద్రంగా మార్చేసిందని వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మిగతా 2లో

## మిమ్మల్ని 'సాధకులు' అని
# పిలవాలనుకుంటున్నాను.

- 2019లో తనను రెండు చోట్లా ఓడించారని వెల్లడి
- పొరుగు రాష్ట్రం నేతతో నన్ను పోల్చవద్దు.. అండగా ఉంటానన్న నేతలు ఆ రోజు పారిపోయారు
- ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న తర్వాత కోలుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన 'జనసేన ఉద్యమి' సమావేశంలో పాల్గొన్నారు.
- గడిచిన కొన్నేళ్లలో తాను ఎదుర్కొన్న రాజకీయ సవాళ్లతో పాటు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను తొలిసారిగా వెల్లడించారు.
- గత కొన్నేళ్లుగా తాను తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పోరాటం చేశానని పవన్ కల్యాణ్ వెల్లడించారు.
- "ఎన్నికలకు ఏడాది ముందు నుంచి ప్రచారంలో తిరగడం, కరోనా సమయంలో లంగ్ ఇన్ఫెక్షన్ రావడంతో నా ఆరోగ్యం దెబ్బతింది.
- దీనివల్ల నా గొంతు కూడా చాలాకాలం ఇబ్బంది పెట్టింది. ఒక దశలో కంటి చూపులో కూడా తేడా వచ్చింది.

మంగళగిరిలో జనసేన ఉద్యమి సమావేశం
శస్త్రచికిత్స తర్వాత తొలిసారిగా సమావేశానికి విచ్చేసిన పవన్
జనసేన క్యాడర్ కు దిశానిర్దేశం



ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న తర్వాత కోలుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన 'జనసేన ఉద్యమి' సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, గడిచిన కొన్నేళ్లలో తాను ఎదుర్కొన్న రాజకీయ మిగతా 2లో

## ప్రధాని పిలుపుతోనే
## ఆన్‌లైన్‌లో టీడీపీ మహానాడు



- పొదుపు చర్యలు పాటించాలంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.
- నెల్లూరులో జరగాల్సిన మహానాడు కార్యక్రమాన్ని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మిగతా 2లో

## 'అతడు ఇకపై ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు'

ఉమ్మడి ఆపరేషన్‌లో విజయవంతంగా మట్టుబెట్టాయని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదివారం ప్రకటించారు.ఈ ప్రత్యేక సైనిక చర్య ఆఫ్రికా ఖండంలో జరిగిందని తెలిపిన ట్రంప్, ఈ ఆపరేషన్ వల్ల ఐసిస్ అంతర్జాతీయ నెట్‌వర్క్ పూర్తిగా బలహీనపడిందని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌కు సహకరించినందుకు నైజీరియా ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్' లో ట్రంప్ స్పందిస్తూ.. తన ఆదేశాల మేరకే అమెరికా సైన్యం, నైజీరియా సాయుధ బలగాలతో కలిసి ఈ ఆపరేషన్ నిర్వహించిందని వెల్లడించారు."ఈ రాత్రి, నా నిర్దేశంలో.. ధైర్యసాహసాలు కలిగిన అమెరికా బలగాలు, నైజీరియా సాయుధ బలగాలతో కలిసి అత్యంత పక్కా ప్రణాళికతో, సంక్లిష్టమైన మిషన్‌ను అద్భుతంగా పూర్తి చేశాయి. ప్రపంచంలోనే అత్యంత చురుకైన ఉగ్రవాదిని యుద్ధభూమి నుండి శాశ్వతంగా తుడిచిపెట్టాయి" అని ట్రంప్ రాసుకొచ్చారు.అబూ-బిలాల్ అల్-మినుకి ఆఫ్రికాలో దాక్కొని సురక్షితంగా ఉండవచ్చని భావించాడని, అయితే అమెరికా నిఘా వర్గాలు అతని ప్రతి కదలికను నిరంతరం పర్యవేక్షించాయని ఆయన తెలిపారు."ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ సంస్థలో నంబర్ 2 స్థానంలో ఉన్న అబూ-బిలాల్ అల్-మినుకి, తాను ఆఫ్రికాలో దాక్కోవచ్చని అనుకున్నాడు. కానీ అతని కార్యకలాపాలపై మాకు ఎప్పటికప్పుడు సమాచారం అందించే బలమైన నిఘా వర్గాలు మాకున్నాయనే విషయం అతనికి తెలియదు" అని ట్రంప్ అన్నారు.ఈ ఐసిస్ అగ్రనేత ఇకపై "ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడని" లేదా అమెరికన్లపై దాడులకు ప్రణాళికలు వేయలేడని ట్రంప్ స్పష్టం చేశారు."అతడి నిర్మూలనతో ఐసిస్ అంతర్జాతీయ కార్యకలాపాలు చాలా వరకు కుంచించుకుపోయాయి. ఈ ఆపరేషన్‌లో భాగస్వామ్యమైనందుకు నైజీరియా ప్రభుత్వానికి ధన్యవాదాలు. గాడ్ బ్లెస్ అమెరికా!" అని అమెరికా అధ్యక్షుడు జోడించారు.ఆఫ్రికాలోని సాహెల్ ప్రాంతంలో ఐసిస్ ఉగ్రవాద కార్యకలాపాలకు నాయకత్వం వహించిన సీనియర్ నేత 'అబూ బకర్ ఇబ్న్ ముహమ్మద్ ఇబ్న్ అలీ అల్-మైనుకి'కి ఉన్న మరొక పేరే ఈ 'అబూ-బిలాల్ అల్-మినుకి' అని భావిస్తున్నారు.అమెరికా రికార్డుల ప్రకారం.. ఇతడు ఐసిస్ యొక్క 'జనరల్ డైరెక్టరేట్ ఆఫ్ ప్రావిన్సెస్'తో సంబంధాలు కలిగి ఉన్నాడు. ఇతనికి అబూ బిలాల్ అల్-మినుకి, అబూబకర్ మైనోక్, అబోర్ మైనోక్ వంటి పలు మారుపేర్లు ఉన్నాయి.అమెరికా విదేశాంగ శాఖ ఇతడిని 2023లోనే అంతర్జాతీయ సీనియర్ ఐసిస్ లీడర్‌గా అధికారికంగా ప్రకటించింది.సాహెల్ ప్రాంతంలో జరిగిన అనేక ఉగ్రవాద దాడులలో ఇతడు కీలక పాత్ర పోషించాడని, ఐసిస్ అంతర్జాతీయ నిర్మాణంలో అత్యంత ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడని నివేదికలు పేర్కొన్నాయి.

## మే 19న చైనా వెళ్లనున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

జీ జిన్‌పింగ్‌తో ఆయన భేటీ కానున్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టూర్ చేసిన కొన్ని రోజుల తేడాలోనే రష్యా అధ్యక్షుడు చైనా ట్రిప్‌కు వెళ్తున్నారు. పుతిన్, జిన్‌పింగ్ ఇద్దరూ ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. అంతర్జాతీయ, ప్రాంతీయ సమస్యలపై స్పందించనున్నారు. సంయుక్త డిక్లరేషన్‌పై ఇద్దరు నేతలు సంతకం చేయనున్నారు.ఇరాన్ సంక్షోభం నేపథ్యంలో ఇద్దరు నేతల భేటీ కీలకం కానున్నది. రష్యా అధ్యక్షుడికి చైనా ఆహ్వానం పంపినట్లు క్రెమ్లిన్ తన ప్రకటనలో తెలిపింది. పుతిన్ తన పర్యటనలో చైనా ప్రధాని లీ క్వియాంగ్‌ను కూడా కలుసుకుంటారు. వాణిజ్యం, ఆర్థిక సంబంధాలపై చర్చించుకోనున్నారు.గత ఆగస్టులోనే పుతిన్ చైనాలో విజిట్ చేశారు. బీజింగ్‌లో షాంఘై కార్పొరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్ జరిగినప్పుడు పుతిన్ వెళ్లారు. ఈ ఏడాది పుతిన్ రెండు సార్లు చైనాలో పర్యటించనున్నారు. నవంబర్‌లో షెన్‌జెన్‌లో జరిగే ఏషియా పసిఫిక్ ఎకనామిక్ కార్పొరేషన్ మీటింగ్‌కు హాజరుకానున్నారు.

## పవన్ పార్టీ పెట్టింది సీఎం అవ్వడనికి కాదు..
## ఆ విషయం మాకు ఎప్పుడో తెలుసు

ఎప్పటినుంచో తెలుసంటూ ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా అంబటి ఈ వ్యాఖ్యలు చేశారు.తమిళ నటుడు విజయ్ ఇటీవల రాజకీయాల్లోకి వచ్చి ఒంటరిగా పోటీ చేసి గెలిచిన నేపథ్యంలో, పవన్ కూడా అలాగే గెలవాల్సిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చపై జనసేనాని స్పందించారు. విజయ్‌తో తనకు పోలిక లేదని, గతంలో తాను ఒంటరిగా రెండు చోట్ల పోటీ చేస్తే ప్రజలు ఓడించారని గుర్తుచేశారు. అందుకే పొత్తులతో వెళ్లాల్సి వచ్చిందని ఆయన వివరించారు.పవన్ చేసిన ఈ వ్యాఖ్యలనే అంబటి రాంబాబు ఆయుధంగా చేసుకున్నారు. "మీరు సీఎం కావాలని కాదు, ఎవరో సీఎం కావాలని పార్టీ పెట్టారని మాకు ఎప్పుడో తెలుసు. కానీ ఆ విషయం ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది" అని అంబటి వ్యాఖ్యానించారు. పవన్ స్వయంగా తన ఓటమిని, పొత్తుల అవసరాన్ని అంగీకరించడంతో, ఆయన రాజకీయ లక్ష్యంపై అంబటి పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలతో ఏపీ రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం మొదలైంది.

## కోట్లాది మంది భారతీయుల నమ్మకం
## నన్ను అలసిపోనివ్వదు: ప్రధాని మోదీ..

భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ మీతోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు మీతో ఉన్నాయి.కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యాయనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.భారతదేశం ప్రస్తుతం ఆర్థిక, సాంకేతిక రంగాలలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని మోదీ అన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో భాగంగా 'ది హేగ్' నగరంలో ఏర్పాటు చేసిన ప్రవాస భారతీయుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు.

## ప్రధాని పిలుపుతోనే ఆన్‌లైన్‌లో టీడీపీ మహానాడు

పొదుపు చర్యలు పాటించాలంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నెల్లూరులో జరగాల్సిన మహానాడు కార్యక్రమాన్ని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పొలిట్‌బ్యూరో సభ్యులు, తదితర ముఖ్య నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో క్లస్టర్స్ వారీగా స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహానాడు ఉద్దేశాలు, నిర్ణయాలను పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలియచేస్తామన్నారు. యుద్ధ ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా నెలకొన్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో పార్టీ ఈ నిర్ణయం తీసుకుందన్నారు.నిత్యావసర సరకులు అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి గురికావాల్సిన అవసరం లేదన్నారు. దీన్ని కట్టడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ఇందుకోసం సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించినట్లు చెప్పారు. ఈ కమిటీకి రాష్ట్ర పౌరసఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వం వహిస్తున్నారని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి నిత్యావసర సరకులను అధిక ధరలకు విక్రయిస్తే సహించమన్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకమైన మానిటరింగ్ జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

### ఆపచారాల నిలయంగా తిరుమల అనుకూల మీడియా మౌనం

శనివారం తిరుపతిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన టీటీడీ ఆన్‌లైన్ ఐటీ వ్యవస్థ లోపాలను, విఐపీ బ్రేక్ దర్శనాల వెనుక జరుగుతున్న వందల కోట్ల బ్లాక్ మార్కెట్ దందాను ఆధారాలతో సహా ఎండగట్టారు. వైయస్ జగన్ హయాంలో హైందవ ధర్మ రక్షణ కోసం తెచ్చిన 'శ్రీవాణి ట్రస్ట్' ఆన్‌లైన్ టికెట్లను కేవలం ఒక్క నిమిషంలోనే మాయం చేస్తూ కూటమి నేతలు రూ. 48 కోట్ల పచ్చిదోపిడీకి పాల్పడ్డారని మండిపడ్డారు. తిరుమలలో ఉచిత దర్శనం దగ్గర నుండి వీఐపీ బ్రేక్ టికెట్ల వరకు బ్లాక్ మార్కెట్‌గా మార్చి, ఇప్పటివరకు రూ. 400 కోట్లకు పైగా స్వామివారి సొమ్మును లూటీ చేశారని.. దీనిపై డీఆర్ డీ ఓ, సెర్ట్ -ఇన్ సంస్థల పర్యవేక్షణలో సీబీఐ ఆధ్వర్యంలో విచారణ జరిపించే దమ్ము చంద్రబాబుకు ఉందా అని భూమన సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే..జనవరి 9, 2026 నుంచి రోజువారీ కోటా కింద ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్న 800 శ్రీవాణి టికెట్ల కేటాయింపులో భారీ ఐటీ కుంభకోణం సాగుతోంది. ఉదయం సరిగ్గా 9:00 గంటలకు విడుదలయ్యే ఈ 800 టికెట్లు 9:01 నిమిషాలకల్లా 'పూర్తయ్యాయి' అని వెబ్‌సైట్‌లో చూపిస్తోంది. ఈ దోపిడీని నిరూపించడానికి టీటీడీ మాజీ చైర్మన్‌గా నేనే స్వయంగా ఉదయం 8:57 గంటలకు లాగిన్ అయ్యాను. నా వివరాలన్నీ ఇచ్చి 9:00 గంటలకు పేమెంట్ గేట్‌వే క్లిక్ చేయగా 'పేమెంట్ ఎర్రర్' అని వచ్చింది. 9:01 గంటలకు చూస్తే మొత్తం 800 టికెట్లు అయిపోయినట్లు చూపించింది. సామాన్య భక్తులకు దక్కకుండా 'ఆటో ఫిల్లింగ్' టెక్నిక్ ఉపయోగించి దళారులు, ప్రైవేట్ ట్రావెల్ ఏజెంట్లు టీటీడీ పెద్దల ఆశీస్సులతో ఈ టికెట్లను కొల్లగొడుతున్నారు.

# మూడో బిడ్డ పుడితే రూ.30వేలు, నాలుగో బిడ్డ పుడితే రూ.40వేలు

రాష్ట్ర భవిష్యత్తుకు మూలస్తంభాలని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మార్చే 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర', పేదలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలు, జనాభా సమతుల్యత, భూ రికార్డుల ప్రక్షాళన తన జీవితాశయమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించి, రాష్ట్రాన్ని చెత్త రహితంగా మార్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

నా జీవితాశయం ఇదే.. నాలుగు కార్యక్రమాలే నా ప్రాధాన్యం

ప్రజల అభిమానాన్ని చూస్తుంటే ఎంత కష్టపడినా తక్కువేననిపిస్తోందని చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "నా మనసుకు దగ్గరైన నాలుగు కార్యక్రమాలు ఉన్నాయి. మొదటిది రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర. రెండోది నెల మొదటి తారీఖున పేదలకు పింఛన్లు అందించి వారి బాగోగులు తెలుసుకోవడం. మూడోది జనాభా నియంత్రణ పేరుతో గతంలో జరిగిన పొరపాటును సరిదిద్ది, పిల్లల్ని సంపదగా భావించడం. అందుకే మూడో బిడ్డకు రూ.30,000, నాలుగో బిడ్డకు రూ.40,000 అందిస్తున్నాం. నాలుగోది, గొడ్డలి పార్టీ నాశనం చేసిన భూ రికార్డులను బ్లాక్‌చైన్ టెక్నాలజీతో ప్రక్షాళన చేసి, 2027 మార్చి నాటికి భూతగాదాలు లేని రాష్ట్రంగా మార్చడం" అని తన లక్ష్యాలను వివరించారు.స్వచ్ఛాంధ్ర కార్యక్రమం 17వ సారి నిర్వహిస్తున్నామని, దీని ద్వారా రాష్ట్రంలో మార్పు కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. "స్వచ్ఛత అంటే రోడ్లు, ఇళ్లు శుభ్రంగా ఉండటమే కాదు, మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలి. గత ఐదేళ్లలో రాష్ట్రంలో పేరుకుపోయిన 86 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్‌ను క్లియర్ చేయడానికి 23 నెలలు పట్టింది. జూన్ నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చేసే బాధ్యత మాది" అని హామీ ఇచ్చారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు, వ్యర్థాల సేకరణకు 'స్వచ్ఛ రథం', పాఠశాలల్లో 'నెట్ జీరో' విధానం వంటి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల పాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.

ఉత్తరాంధ్ర నుంచి వలసలు కాదు.. ఉత్తరాంధ్రకే వలసలు రావాలి

ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. "ఒకప్పుడు దేశంలో ఏ నగరానికి వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉండేది. ఈ పరిస్థితి మారాలి. ఉత్తరాంధ్ర నుంచి వలసలు పోవడం కాదు, ఉత్తరాంధ్రకే వలసలు రావాలి. ఇదే నా సంకల్పం" అని ఆయన స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, మూలపేట పోర్ట్, డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలతో ఉత్తరాంధ్ర దశ, దిశ మారుతోందన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులైన మధ్యవలస స్టేజ్-2, హీరమండలం ఎత్తిపోతల, వంశధార, జంఝావతి ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని క్యాలెండర్ ప్రకటించారు. 60 ఏళ్ల కల అయిన నేరేడి బ్యారేజ్‌ను ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీలుగా నిలిచి అవార్డులు సాధించిన అధికారులను, ప్రజాప్రతినిధులను చంద్రబాబు వేదికపై నుంచి అభినందించారు. దేశంలోనే 8 అవార్డులు సాధించి పంచాయతీరాజ్ శాఖ నంబర్ వన్‌గా నిలిచిందని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే రమణమూర్తి విజ్ఞప్తి మేరకు, నరసన్నపేటలోని రాజుల చెరువు ఆధునీకీకరణ, ఓల్డ్ ఎన్హెచ్ రోడ్డు విస్తరణ, శ్రీముఖలింగం ఆలయ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించడం వంటి పలు అభివృద్ధి పనులకు అక్కడికక్కడే ఆమోదం తెలిపారు. ఎర్రన్నాయుడు పార్క్ కేసును పరిష్కరించే బాధ్యతను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు అప్పగించారు.

లెక్కలతోనే నా పాలన.. అధికారులకు మార్కులు, క్లాసులు

తన ప్రసంగంలో భాగంగా ముఖ్యమంత్రి, శ్రీకాకుళం జిల్లా అధికారుల పనితీరుపై డేటాతో సహా సమీక్ష నిర్వహించారు. "50 ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి రాష్ట్ర సగటు 72.96% ఉండగా, శ్రీకాకుళం జిల్లాలో 75.2% ఉండటం అభినందనీయం" అని కలెక్టర్‌ను, అధికార యంత్రాంగాన్ని ప్రశంసించారు. రీ-సర్వే, తాగునీరు, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ వంటి విభాగాల్లో మెరుగైన పనితీరు కనబరిచిన వారిని అభినందిస్తూనే, ఆర్టీసీ బస్ సర్వీసులు, గంజాయి నియంత్రణ, సీఎం రిలీఫ్ ఫండ్ అమలులో వెనుకబడిన శాఖల అధికారులను హెచ్చరించారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

గొడ్డలి పార్టీతో జాగ్రత్త.. విధ్వంసం, అభివృద్ధికి తేడా ఇదే

గత ప్రభుత్వ పాలనను 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణిస్తూ చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "అధికారం అంటే విధ్వంసం కాదు, ప్రజల జీవితాలను మార్చే అవకాశం. గత ఐదేళ్ళు ప్రభుత్వ టెర్రరిజం, కబ్జాలు, అరాచకాలతో ఉత్తరాంధ్ర అభివృద్ధి కుంటుపడింది. బాబాయ్‌ని గొడ్డలితో చంపి, ఆ నింద నాపై వేసి ఎన్నికల్లో గెలిచారు. అలాంటి వారి కొత్త నాటకాలతో మళ్లీ వస్తారు, జాగ్రత్తగా ఉండాలి" అని ప్రజలను హెచ్చరించారు. విధ్వంసానికి, అభివృద్ధికి మధ్య ఉన్న తేడాను గమనించి, రాష్ట్ర భవిష్యత్తు కోసం అభివృద్ధికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో జనాభా తగ్గుదలపై మరోసారి సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జనాభా తగ్గుదల సమస్యగా మారిందని అన్నారు. జనాభా తగ్గితే ఆర్థిక వ్యవస్థపై భారం పడుతుందని చెప్పారు.జనాభా పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని అన్నారు. పిల్లలు భారం కాదని వాళ్లే సంపద అని వ్యాఖ్యానించారు. మూడో బిడ్డ పుట్టిన వెంటనే ఆ దంపతులకు రూ.30వేలు ఇస్తామని ప్రకటించారు. నాలుగో బిడ్డ పుట్టిన వెంటనే రూ.40వేలు ఇస్తామని అన్నారు.అంతే కాకుండా రాష్ట్రం మొత్తం పరిశుభ్రంగా ఉండాలని ఈరోజు స్వచ్ఛాంధ్ర ప్రారంభిస్తున్నామని తెలిపారు. స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తున్నామని, ఒకటో తారీఖు వచ్చిందంటే ఎక్కడ ఉన్నా ఆ రోజు మీ దగ్గరకు వచ్చి నేరుగా పింఛన్లు ఇవ్వడంలో ఎంతో ఆనందం ఉంటుందని చెప్పారు. అధికార యంత్రాంగం, టీడీపీ కుటుంబం తనకు ఉన్న రెండు టీమ్స్ అని అన్నారు. తనకు మంచి పేరు వచ్చినా, చెడు పేరు వచ్చినా అధికార యంత్రాంగం వల్లే వస్తుందన్నారు. అనునిత్యం కంటికి రెప్పల్లా కాపాడుకునే టీడీపీ కుటుంబాన్ని, జీవితంలో మర్చిపోలేనని అన్నారు.గ్యారెంటీ లేకుండా పోయింది.ఎన్నికలు ముగిసిన పది రోజులకే లీటరుకు మూడు రూపాయలకు పైగా పెంచడం ప్రజలను వంచించడమే అవుతుంది. ఇది ముమ్మాటికీ విశ్వాస ఘాతుకం. ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎలా చెప్పుకుంటారు?. పెంచిన ధరలను తక్షణమే వెనక్కి తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. ఆత్మ నిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప... ఫలితాలు తెచ్చిన పాలసీ కాదు అన్నది తేలిపోయింది. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయి.

# మిమ్మల్ని 'సాధకులు' అని పిలవాలనుకుంటున్నాను.

సవాళ్లతో పాటు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను తొలిసారిగా వెల్లడించారు. గత ఎన్నికల్లో విజయం తన ఒక్కడిది కాదని, క్షేత్రస్థాయిలో నిబద్ధతతో పనిచేసిన ప్రతి జనసైనికుడు, వీరమహిళ, ఉద్యమిదేనని స్పష్టం చేశారు. పార్టీ భవిష్యత్ నిర్మాణం, భావజాల వ్యాప్తి, ప్రభుత్వంలో జనసేన పాత్ర వంటి కీలక అంశాలపై కార్యకర్తలకు సుదీర్ఘంగా వివరించారు.

ఆరోగ్య సమస్యలపై తొలిసారిగా స్పందన

గత కొన్నేళ్లుగా తాను తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పోరాటం చేశానని పవన్ కల్యాణ్ వెల్లడించారు. "ఎన్నికలకు ఏడాది ముందు నుంచి ప్రచారంలో తిరగడం, కరోనా సమయంలో లంగ్ ఇన్ఫెక్షన్ రావడంతో నా ఆరోగ్యం దెబ్బతింది. ఆ ఇన్ఫెక్షన్ ఇప్పటికీ పూర్తిగా తగ్గలేదు. దుమ్ము, ధూళిలో తిరగడం వల్ల సైనస్ ప్రాంతంలో దుమ్ము పేరుకుపోయి గట్టిపడిపోయింది. దీనివల్ల నా గొంతు కూడా చాలాకాలం ఇబ్బంది పెట్టింది. ఒక దశలో కంటి చూపులో కూడా తేడా వచ్చింది. భీమవరంలో కార్యక్రమాన్ని రద్దు చేసుకుని హైదరాబాద్ వెళ్లి చికిత్స తీసుకోవడానికి నెల రోజులు పట్టింది," అని వివరించారు.అభిమానుల ప్రేమ వల్లే తన భుజాలకు గాయాలయ్యాయని పవన్ భావోద్వేగంతో తెలిపారు. "నా రెండు భుజాల్లో కండరాలు తెగిపోయాయి (టేర్). ఎలా జరిగిందని వైద్యులు అడిగితే, మా వాళ్లు ప్రేమతో లాగేశారు అని చెప్పాను. షేక్ హ్యాండ్ ఇచ్చినప్పుడు అభిమానులు ప్రేమతో గట్టిగా లాగడంతో కండరాలు తెగిపోయాయి. మీ ప్రేమతో తెగిన కండరాలను మళ్లీ మీ ప్రేమే బాగుచేస్తుంది," అని అన్నారు. వెన్నెముకలో కూడా 10 నుంచి 11 చోట్ల కంప్రెషన్స్ ఉన్నాయని, క్రీడా నేపథ్యం ఉండటంతో ఆ నొప్పిని తట్టుకోగలుగుతున్నానని తెలిపారు. "లోపల ఎంత నొప్పి ఉందో నాకే తెలియదు. నా పెయిన్ టాలరెన్స్ చాలా ఎక్కువ. అయినా మీ అందరి ఆశీస్సులతో నేను బాగుంటాను" అని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

నన్ను ఇతరులతో పోల్చవద్దు

తమిళనాడులో విజయ్ సాధించిన విజయంతో తనను పోల్చవద్దని పవన్ కల్యాణ్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. "పొరుగు రాష్ట్ర నేతలా మీరు కూడా చేసి ఉండాల్సింది అని చాలామంది సందేశాలు పంపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు వేరు. అదే పని 2019లో చేస్తే రెండుచోట్లా ఓడించారు కదా అండగా ఉంటానన్న నాయకులంతా ఆ రోజు పారిపోయారు. నాకు పదవి ముఖ్యం అనుకుంటే 2008లోనే ఎంపీగా పోటీ చేసేవాడిని, 2014లోనూ అవకాశం వచ్చింది. కానీ నాకు పార్టీని నిర్మించడం ముఖ్యం" అని స్పష్టం చేశారు.

భవిష్యత్ కార్యాచరణపై స్పష్టత

రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై పవన్ నాలుగు కీలక అంశాలను ప్రస్తావించారు.

1.పార్టీ నిర్మాణం: "ఒక పుష్కర కాలం (12 సంవత్సరాలు) తర్వాత పార్టీ నిర్మాణాన్ని పటిష్ఠం చేయాల్సిన సమయం వచ్చింది. ఇన్నాళ్లూ సిద్ధాంతాన్ని నమ్మి, ఎన్నో ఒడిదొడుకులను తట్టుకుని నిలబడిన మీరే ఈ పార్టీకి పునాది. మిమ్మల్ని కేంద్రంగా చేసుకునే కొత్త నిర్మాణం ఉంటుంది" అని తెలిపారు.

2.భావజాలం: జనసేన ఏడు సిద్ధాంతాలను కార్యకర్తలు క్షుణ్ణంగా అర్థం చేసుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

3.పొత్తు ధర్మం, భవిష్యత్ మార్గం: టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వంలో జనసేన పాత్ర ఎలా ఉండబోతోందో వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలపైనా స్పష్టత ఇచ్చారు.

4.జాతీయ స్థాయిలో పాత్ర: ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా జనసేన ఎలా ముందుకు సాగాలో, ఇతర రాష్ట్రాల్లో పార్టీ కార్యకలాపాలను ఎలా సమన్వయం చేసుకోవాలో వివరిస్తానని చెప్పారు.

క్షేత్రస్థాయి నాయకులే పార్టీ బలం

పార్టీ బలం తాను కాదని, క్షేత్రస్థాయిలోని కార్యకర్తలేనని పవన్ పునరుద్ఘాటించారు. "ఒకప్పుడు 150 మందితో మొదలైన పార్టీలో ఇప్పుడు 21.5 లక్షల మంది జనసైనికులు, వీరమహిళలు ఉన్నారు. మిమ్మల్ని 'సాధకులు' అని పిలవాలనుకుంటున్నాను. లక్ష్యాన్ని సాధించేవారే సాధకులు. 'మా ఊరికి నేనే పవన్ కల్యాణ్' అని వైజాగ్‌లో ఒక జనసైనికుడు చెప్పినప్పుడు, నేను కోరుకున్న పార్టీ నిర్మాణం ఇదే అనిపించింది," అని అన్నారు. విజయనగరంలో 'మంగళవారం హుసేన్', నక్సలిజం వీడి ఉపసర్పంచ్ అయిన అరకు యువకుడు బాబూరావు వంటి ఎందరో స్ఫూర్తిదాయక కార్యకర్తలే జనసేన నిజమైన బలమని కొనియాడారు."ఈ విజయం ఉమ్మడి పోరాటం వల్లే సాధ్యమైంది. ఈ గెలుపులో నాకు ఎంత వాటా ఉందో, మీ అందరికీ అంతే సమానమైన వాటా ఉంది.

# ప్లాస్టిక్ భూతాన్ని తరిమి...భవితరాలకు ఆరోగ్యానిద్దాం

ఎస్.సవిత పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ కవర్లను, వస్తువుల వాడాకానికి దూరంగా ఉండాలని అన్నారు. చెత్త మీద పన్ను రద్దు చేసి, అదే చెత్తతో సంపద సృష్టిస్తున్న ఘనత సీఎం చంద్రబాబునాయుడిదన్నారు. పెనుకొండ పట్టణంలోని గాంధీ సర్కిల్ లో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కోసం సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యానికి, గ్రామాల్లో పరిశుభ్రతకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యమిస్తూ స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో అటు ఆరోగ్యం, ఇటు పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోందన్నారు. ఇళ్లోకి, గ్రామాల్లోకి ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులు రాకుండా చేయడంలో మహిళలే కీలకమన్నారు. మన భావితరాలకు ఆస్తులతో ఆరోగ్యాన్ని కూడా ఇవ్వాలని పిలుపునిచ్చారు. గత పాలకులు చెత్త మీద పన్ను వేసి, ప్రజలపై ఆర్థిక భారంగా మోపారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేసి, అదే చెత్త ద్వారా సంపద సృష్టిస్తున్నారన్నారు. చెత్తతో వర్మీ కంపోస్ట్, ఇతర సేంద్రీయ ఎరువులను తయారు చేస్తున్నారన్నారు. స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, ఇనుము, ఇతర వ్యర్థాలు సేకరించి, ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్నారన్నారని మంత్రి సవిత తెలిపారు. ప్రజలంతా ప్లాస్టిక్ నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రతి షాపు వద్ద మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను తెలిపే ఫ్లేక్సీలు, స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని మంత్రి సవిత ఆదేశించారు.క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక రోగాలతో మనుషుల ప్రాణాల పోవడంలో ప్లాస్టిక్ తో పాటు అతిగా ఎరువుల వాడకం కూడా కారణమని మంత్రి సవిత తెలిపారు. ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రభుత్వం సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తోందన్నారు. సేంద్రీయ ఉత్పత్తులకు మార్కెట్ మంచి డిమాండ్ ఉందని, తద్వారా అధిక లాభాలు ఆర్జించాలని ఆకాంక్షించారు. జంక్ ఫుడ్ కారణంగా క్యాన్సర్ వ్యాపిస్తోందని, తల్లిదండ్రులు తమ బిడ్డలను ఇటువంటి ఆహార పదార్థాలకు దూరంగా ఉంచాలని మంత్రి సవిత సూచించారు. చెత్తను ఎక్కడి పడితే అక్కడ పడేయకుండా, ఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికులకు తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలన్నారు. స్వచ్ఛ పెనుకొండ బాధ్యత పట్టణ ప్రజలందరిదీనని స్పష్టంచేశారు. అనంతరం గాంధీ సర్కిల్ లో మానవ హారంగా ఏర్పడి, ప్రతిజ్ఞ నిర్వహించారు.నా దేశం - నా బాధ్యత కింద ప్రతి ఒక్కరూ పొదుపు మంత్రం పాటించాలని పిలుపునిచ్చిన సీఎం చంద్రబాబు మాటలను మంత్రి తూచ తప్పకుండా పాటించారు.

# ఆదాయం తగ్గడం సంపద సృష్టా..: చంద్రబాబు పాలనపై జగన్ ప్రశ్నల వర్షం

ఉపాధి శ్రామికులు మస్టర్ రోల్ నమోదు చేయించుకునేందుకు నిలబడిన సమయంలో వేగంగా వచ్చిన టిప్పర్ వాహనం ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకోవడం కలచివేసిందన్నారు .రాష్ట్ర ఆదాయం తగ్గడం సంపద సృష్టా అని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనపై ఆయన స్పందించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని ఆరోపించారు. రెండేళ్లుగా అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. 2025-26లో జీఎస్డీపీ వృద్ధి రేటు 10.75 శాతం అని సీఎం చంద్రబాబు చెబుతున్నారని, కానీ ప్రభుత్వ ఆదాయం మాత్రం ఎందుకు 3.22కు తగ్గిందని జగన్ ప్రశ్నించారు. రాష్ట్రం అభివృద్ధి చెందితే రెవెన్యూ పెరగాలి కదా అని నిలదీశారు.2023-24లో పన్నుల ద్వారా రాష్ట్ర ఆదాయం రూ. 85 వేల 922.23 కోట్లు వచ్చిందని తెలిపారు. రెండేళ్లల్లో 8 శాతం పెరిగినా 2025-26 నాటికి రూ. లక్షా 219.69 కోట్లకు చేరాలని చెప్పారు. కానీ వాస్తవంగా వచ్చింది రూ.86 వేల 552.68 కోట్లు మాత్రమేనని తెలిపారు. అంచనా కంటే రూ. 13 వేల 667 కోట్ల ఆదాయం తగ్గడం సంపద సృష్టా అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక స్థితి ఆందోళనకరంగా ఉందని కాగ్ రిపోర్టులే చెబుతున్నాయని జగన్ పేర్కొన్నారు.కాకినాడ రూరల్ మండలం పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళా ఉపాధి శ్రామికులు మృతి చెందడం తీవ్ర విషాదకరమని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ అన్నారు. పని ప్రదేశంలో ఉపాధి శ్రామికులు రోడ్డు దాటుతున్న సమయంలో వేగంగా వచ్చిన టిప్పర్ వాహనం ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకోవడం కలచివేసిందన్నారు.ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మహిళా శ్రామికుల కుటుంబాలకు వైయస్ జగన్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని అధికారులను కోరారు.ఈ ప్రమాదానికి కారణమైన డ్రైవర్ విపరీతంగా మద్యం సేవించి వాహనం నడిపినట్టు వస్తున్న సమాచారం మరింత ఆందోళన కలిగిస్తోందన్నారు. రాష్ట్రంలో రాత్రింబవళ్ళు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి దారుణాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అక్రమ మద్యం విక్రయాలు, నిర్లక్ష్య పర్యవేక్షణ వల్ల అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని మండిపడ్డారు.. ముఖ్యంగా జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, అధిక ట్రాఫిక్ ఉండే ప్రాంతాల్లో పనులు నిర్వహించే సమయంలో తగిన హెచ్చరిక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. మృతి చెందిన కుటుంబాలకు తక్షణ ఆర్థికసాయం అందించి, బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వైయస్ జగన్ డిమాండ్ చేశారు.

# ఏపీలో పెట్రోల్,డీజిల్‌పై 31 శాతం అధిక వ్యాట్ వసూలు సిగ్గుచేటు

చంద్రబాబు గారిని డిమాండ్ చేస్తున్నాం. పెట్రోల్,డీజిల్ పై వసూలు చేస్తున్న 31 శాతం అధిక వ్యాట్ ను తగ్గించాలి. కర్ణాటకలో సేల్స్ టాక్స్ గరిష్టంగా 29 శాతం మాత్రమే. తమిళనాడులో వ్యాట్ కేవలం 13 శాతమే. తెలంగాణలో 35 శాతం వ్యాట్ విధింపు ఉన్నా.. అదనపు వ్యాట్ 4 రూపాయల చార్జీల భారం లేదు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఇంధనంపై వాూ ను భారీగా తగ్గిస్తూ, అదనంగా వసూలు చేస్తున్న 4 రూపాయలను, రోడ్డు సెస్ పేరుతో దోపిడీ చేస్తున్న రూ. 1 ని , మొత్తంగా లీటర్ ధరపై కనీసం 5 రూపాయలు అయినా ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు పడే భారాన్ని మోడీ గారి మెడలు వంచి తీసుకు రండి. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్ ,డీజిల్ పై వసూలు చేస్తున్న 31 శాతం అధిక వ్యాట్ ను వెంటనే తగ్గించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అత్యధిక ఇంధనం ధరలు ఏపీలో ఉన్నాయని ట్విటర్ వేదికలో ఆరోపించారు.ఏపీ రోల్ మోడల్ అంటే వ్యాట్ పేరుతో జనాలను బాదడమా అంటూ ప్రశ్నించారు. లీటర్ ధర మీద అదనంగా రూ.4 గుంజడంపై నియంత్రణ ఎందుకు లేదని అన్నారు. పొదుపు చర్యలు ప్రజలకేనా.. పన్నులు తగ్గించడంలో ప్రభుత్వానికి బాధ్యత లేదా అని నిలదీశారు. అభివృద్ధిలో చివరిస్థానం, ఇంధనం ధరల్లో మొదటి స్థానం ఉన్నందుకు సిగ్గుపడాలని అన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 97.77 పైసలుండగా, అమరావతిలో లీటర్ పెట్రోల్ ధర 113. 62 పైసలుందని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో లీటర్ డీజిల్ ధర రూ . 93.75 పైసలుండగా ఎన్డీయేలో పెద్దన్న పాత్ర పోషించే రాష్ట్రం ఏపీలో డీజిల్ ధర రూ 101.24 పైసలుండడం దారుణమని అన్నారు.పక్కరాష్ట్రం తమిళనాడుతో పోల్చినా రూ. 10 రూపాయలు అదనంగా ఏపీలో చమురు ధరలున్నాయని విమర్శించారు. కర్ణాటకతో రూ . 7, తెలంగాణ, కేరళతో చూసినా రూ. 4 రూపాయలు ధరాభారం అధికంగా ఉందని ఆరోపించారు. అధిక వ్యాట్ , అడిషనల్ వ్యాట్ పేరుతో ఏటా ప్రజలపై పడుతున్న 10 వేల కోట్లు అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు. ఆదాయం పెంపు మార్గాలని 2014 నుంచి టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు ముక్కుపిండి వసూలు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు పడే భారాన్ని మోదీ మెడలు వంచి తీసుకు రావాలని సీఎం చంద్రబాబుకు సూచించారు. జరుగుతున్న ఆధునికీకరణ పనులను శనివారం పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ పాత బస్తీ ప్రాంతంలో జరుగుతున్న రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులను పరిశీలించేందుకు మలక్‌పేట్, ఉప్పుగూడ రైల్వే స్టేషన్లను ఈరోజు సందర్శించాను.. పాత బస్తీ ప్రజలకు కూడా దేశంలోని ఇతర నగరాల స్థాయిలో రైల్వే సౌకర్యాలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టాం అని చెప్పారు. ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా లిఫ్టులు, ఎస్కలేటర్లు, విస్తృతమైన ప్లాట్‌ఫారాలు, ప్లాట్‌ఫారం షెల్టర్లు, మెరుగైన పార్కింగ్, సర్క్యులేటింగ్ ఏరియా, ఆధునిక వెయిటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తాను విద్యార్థిగా ఉన్న రోజుల నుంచే ఉప్పుగూడ, మలక్‌పేట్ స్టేషన్లను ప్రజలు ఎంతగా ఉపయోగించుకునేవారో చూశాను.. ఇప్పుడు మళ్లీ వాటికి పూర్వ వైభవం తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది.. పాత బస్తీ ప్రజలు కూడా గర్వపడేలా ఈ స్టేషన్లను అందంగా, ఆధునికంగా తీర్చిదిద్దుతున్నాం అని ఆయన చెప్పారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్, సి.ఎన్.జి

# గ్యాస్ ధరలను ఉపసంహరించాలి..

### సిపిఐ ఆధ్వర్యంలో ఆటోను తాళ్లతో లాగుతూ నిరసన,రాస్తారోకో..




**దేవనకొండ మే 15 (స్ఫూర్తి పత్రిక ) :** దేవనకొండ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్, సిఎన్‌జి గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు లు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఐ కార్యాలయం నుండి ఆటోలను తాళ్లతో లాగుతూ స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు పెట్రో ధరల భారం కానుకగా ఇచ్చిందన్నారు. ప్రతిసారీ ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికలు ముగియగానే మరో మాట మోడీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. నేటి ఉదయం నుండి పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను విపరీతంగా పెంచేస్తూ, తక్షణమే అమలయ్యేలా ప్రకటన చేసిందన్నారు.ఏపీలో పెట్రోల్‌పై రూ.3.29లు, డీజిల్‌పై రూ.3.14లు, సిఎన్‌జి గ్యాస్ కిలో ధరపై రూ.2లు పెరిగాయన్నారు. ఇటీవలనే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.993 లు పెంచి, ప్రజలపై గుదిబండ మోపింది. ఆయా ధరల భారం ప్రత్యక్షంగా ఒకపక్క, పరోక్షంగా మరోపక్క ప్రజలపై పడుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదల రవాణారంగంపై పడి జనజీవనం అస్తవ్యస్తమయ్యే ప్రమాదముందన్నారు. ప్రయాణ ఖర్చులు మరింత భారమవుతాయి. నిత్యవసర వస్తువుల ధరలతోసహా పలు వస్తువుల ఆకాశాన్నంటుతాయి. అసలే అప్పులు చేసి పంటలు సాగుచేస్తున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరమవుతుందన్నారు. రెక్కాడితేగాని డొక్కాడని పేదల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుంది. ప్రజల ఆదాయం పెరగకుండా, ఖర్చు విపరీతమై అప్పుల బాధలు వెన్నాడుతాయి. పెట్రో ఉత్పత్తులపై పన్నులు, సుంకాలు తగ్గించుకోవడం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను వదలిపెట్టి, ప్రజలపై భారాలు మోపడమే లక్ష్యంగా మోడీ సర్కార్ పాలన సాగించడం విచారకరం. తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.పెంచిన పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్, సిఎన్‌జి గ్యాస్ ధరలను వ్యతిరేకిస్తున్నామన్నారు. భవిష్యత్తు లో సిపిఐ చేపట్టే నిరసన కార్యక్రమాలలో అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత విధానాలు, చర్యలను నిరసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రజాసంఘాల నాయకులు వై శేఖర్ రవి రామాంజనేయులు కండప్ప బాలాజీ నరసింహులు బజారి భాస్కర్ వీరాంజనేయులు శంకర్ ఆటో కార్మికులు రాజన్న బాబు అబ్దుల్లా రసీదు లక్ష్మణస్వామి విజయ్ కోదండ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి




**దేవనకొండ మే 15 (స్ఫూర్తి పత్రిక) :** పేదలకు పెనుబారం కానున్న పెట్రోల్ డీజిల్ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్, సిఐటియు మండల కార్యదర్శి ఎం అశోక్ లు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ,డీజిల్ మరియు గ్యాస్ పై పెంచిన ధరలకు నిరసనగా సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆయా సంఘాల కార్యకర్తలు స్థానిక సీఐటీయూ కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చి స్థానిక బస్టాండ్ నందు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు యూసుఫ్ భాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ దేశంలో ఇప్పటికే అంతంతమాత్రంగా ఉన్న పేదలు, మధ్యతరగతి వర్గ ఆర్థిక పరిస్థితికి మరింత తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు డీజీలు గ్యాస్ ధరలు ఉన్నాయని కార్పొరేట్ సంస్థల అధిపతుల సేవలో తరించే కేంద్ర ప్రభుత్వం పేదల జేబులో కు చి పొడుస్తుందని విమర్శించారు పేదల కష్టార్జితాన్ని పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందని విమర్శించారుఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం పెట్రోల్ డీజిల్ ధరలుభారీగా పెంచుతూ ప్రజల పై పెనుబారం వేసిన కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు మాయమాటల తో ప్రజలను ఎల్లాకాలం మోసం చేయలేరని ఎప్పుడో ఒకసారి ప్రజలు వారి నిజస్వరూపం తెలుసుకుంటారని పేర్కొన్నారు, పెట్రోల్ డీజిల్ ధరలు కేవలం రవాణా రంగం మీదే కాకుండా ప్రజల జీవన అవసరాలపై తీవ్ర ప్రభావం చెప్తుందని పేర్కొన్నారు రష్యా నుండి చౌకగా వచ్చేటువంటి ఆయిల్ కొనుగోలు కాదని పెద్ద ఎత్తున సుంకాలతో కూడిన అమెరికా ఆయిల్ ను కొనుగోలు చేయడంలోనే కేంద్ర ప్రభుత్వ వైఖరి తెలుస్తుందని పేర్కొన్నారు ఎన్నికలు అయిన వెంటనే ఇంత భారీగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం చూస్తుంటే ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమా పెట్టుబడిదారుల ప్రభుత్వమా ప్రజలు ఆలోచించాలని వారు అన్నారుపెరిగే ధరల వల్ల రవాణా రంగం సంక్షోభంలోకి నెట్టబడుతుందని వీటివల్ల ఆటోలు, నాలుగు చచక్రాల గూడ్స్ బండ్లు ,లారీలు నమ్ము కొని బ్రతుకుతున్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతుందని ప్రభుత్వం తక్షణమే పెరిగిన ధరలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు నాగేంద్ర, రామాంజనేయులు, బలరాముడు, రాయుడు, రాముడు, మహేష్, పాండు తిమ్మప్ప,బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు...

## గ్రామపంచాయతీ కార్మికులకు

# కనీస వేతనాలు ఇవ్వాలి

**దేవనకొండ మే 15 (స్ఫూర్తి పత్రిక) :** దేవనకొండ గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ డిమాండ్ చేశారు.శనివారం నాడు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులకు కనీస వేతనాల కొరకు స్థానిక అయ్యప్ప స్వామి గుడి ఆవరణ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీరశేఖర్ మాట్లాడుతూ తమ జీవితాన్ని ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ప్రజలకు సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల అధికారుల వివక్ష తగదని గ్రామపంచాయతీలో పనిచేసే ప్రతి కార్మికుడికి కనీస వేతనాలు 21 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం వివిధ ప్రభుత్వ సంస్థల్లో ఏజెన్సీల ద్వారా, థర్డ్ పార్టీ ద్వారా, కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి ప్రతి ఉద్యోగికి కనీస వేతనాలు తప్పకుండా అమలు చేయాలని సుప్రీంకోర్టు నిర్దేశించిన స్థానిక అధికారులు కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని కనీస వేతనం 21వేలు అదేవిధంగా పిఎఫ్ సౌకర్యము, గ్రూప్ ఇన్సూరెన్స్ యూనిఫామ్ సభ్యులు బట్టలు చెప్పులు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కర్స్ ఇస్తామన్న హామీలు కూడా అధికారులు నెరవేర్చడం లేదని విమర్శించారు ప్రభుత్వం మరియు అధికారుల చిన్నచూపుకు, నిరంకుశ వైఖరికి నిరసనగా ఆందోళన నిర్వహిస్తున్నామని వారు తెలిపారు భవిష్యత్తులో మా ఆందోళన తీవ్రతమవుతుందని పేర్కొన్నారు అధికారులు వెంటనే జోక్యం చేసుకొని అందరికీ కనీస వేతనాలు ఇతర సదుపాయాలు వచ్చేటట్లు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు , అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో గారికి, డిప్యూటీ ఎంపీడీవో గారికి, దేవనకొండ పంచాయతీ కార్యదర్శి గారికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఇనాయతుల్లా, రామాంజనేయులు, దేవా, రంగస్వామి, నరేష్, షఫీ, ప్రశాంత్ రాముడు బద్రి రాముడు ,రంగస్వామి మూకీ, అరవిందు ,రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు




# కోల్‌కతా టూ చెన్నయ్!

బెంగాల్ విజయంతో బీజేపీ చరిత్రలో ఒక ప్రధాన ఘట్టం పూర్తయినట్టే. జాతీయోద్యమ కాలంలో సమున్నతంగా రెపరెప లాడిన సాంస్కృతిక పతాకం బెంగాల్! 'ఇవాళ బెంగాల్ ఏమని ఆలోచిస్తుందో రేపు మిగతా భారతదేశం అదే ఆలోచిస్తుంద'ని గోపాలకృష్ణ గోఖలే చేసిన ప్రశంస చరిత్ర ప్రసిద్ధమైనది. జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ సొంత రాష్ట్రం కూడా బెంగాలే. బీజేపీ తీవ్రంగా ద్వేషించే కమ్యూనిస్టు భావ జాలానికి దేశంలో ఒక దిక్సూచి మాదిరిగా దాదాపు అర్ధ శతాబ్దం పాటు బెంగాల్ నిలబడింది. అటువంటి బెంగాల్‌లో అఖండ విజయాన్ని సాధించినందున ఆ విజయానందం బీజేపీ శ్రేణుల్లో తొణికిసలాడుతున్నది. సువేందు అధికారి మంత్రివర్గ ప్రమాణ స్వీకారం వేదికపైనుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బెంగాలీ ప్రజలకు సాష్టాంగ ప్రణామం చేశారు. ఎన్డీఏ దిగ్గజాలతో పాటు, ఆ కూటమికి చెందిన అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులు హాజరై ఈ కార్యక్రమాన్ని ఒక జాతీయ పర్వదినంగా మార్చారు.బెంగాల్ సరే, బీజేపీది చారిత్రాత్మకమైన విజయమే. మరి ఒక్క సీటే గెలిచిన తమిళనాడులో ఏ ప్రయోజనాన్ని ఆశించి బీజేపీ హైటెన్షన్ డ్రామాను నడిపించింది? అత్యధిక సంఖ్యా బలం కలిగిన విజయ్ ఐదు రోజులపాటు గవర్నర్ కటాక్షం కోసం ఎందుకు నిరీక్షించవలసి వచ్చింది? ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రానప్పుడు ఏకైక పెద్ద పార్టీగా అవతరించిన పక్షం నేతను గవర్నర్ ఆహ్వానించాలనీ, శాసనసభ వేదికపై బలాన్ని నిరూపించుకునే అవకాశాన్నీయాలనీ గతంలో సుప్రీంకోర్టు విస్పష్టంగా ప్రకటించింది. మెజారిటీ బలపరీక్ష జరగాల్సింది శాసనసభలో తప్ప, రాజ్‌భవన్ (లోక్ భవన్)లో కాదని కూడా సర్వోన్నత న్యాయస్థానం కుండబద్దలు కొట్టింది. కేంద్ర -- రాష్ట్ర సంబంధాలపై ఏర్పాటైన సర్కారియా, పూంఛీ కమిషన్లు కూడా ఇదే మాటను చెప్పాయి. సంప్రదాయాలు కూడా అవే సంకేతాలు ఇస్తున్నాయి. 1996లో లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 161 స్థానాలను గెలుచుకొని ఏకైక పెద్ద పార్టీగా అవతరించింది. 140 స్థానాలతో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచింది. లోక్‌సభలో మెజారిటీ సీట్ల కంటే బీజేపీకి 111 సీట్లు తక్కువున్నాయి. అయినప్పటికీ సంప్రదాయాన్ని అనుసరించి నాటి రాష్ట్రపతి డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ బీజేపీ నేత వాజ్‌పేయిని ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించారు.మెజారిటీ నిరూపించుకోలేక 13 రోజుల్లోనే ఆ ప్రభుత్వం కూలిపోయింది. దేశ ఆర్థిక గమనాన్నే ఒక మలుపు తిప్పిన పీవీ నరసింహారావు కూడా మైనారిటీ ప్రభుత్వాన్నే చాలా కాలంపాటు నడిపారు. 240 సీట్లే గెలిచిన కాంగ్రెస్ పార్టీ 1991లో పెద్ద పార్టీగా అవతరించడంతో, మెజారిటీకి 32 సీట్లు తక్కువ ఉన్న ప్పటికీ నాటి రాష్ట్రపతి ఆర్.వెంకట్రామన్ ప్రభుత్వ ఏర్పాటుకు పి.వి. నరసింహారావును ఆహ్వానించారు. 2018లో కర్ణాటక ముఖ్యమంత్రిగా బీజేపీ నేత యడ్యూరప్ప కూడా ఇదే పద్ధతిలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మరి, ప్రస్తుత తమిళనాడు తాత్కాలిక గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌కు ఎందుకింత ధర్మం మీమాంస ఏర్పడిందో, ఎందుకు విజయ్‌ను పడిగాపులు పడేలా చేశారో తెలుసుకోవడం అసాధ్యమేమీ కాదు.బెంగాల్ మాదిరిగానే తమిళనాడు కూడా ఘనమైన సాంస్కృతిక వారసత్వ సంపద కలిగిన రాష్ట్రం. వర్తమాన చరిత్రలో ఆర్థిక పారిశ్రామిక రంగాల్లో ముందంజలో ఉన్న ఘనత దానిది. సంప్రదాయాలూ-- హేతుబద్ధమైన ఆలోచనలూ సహజీవనం చేసే గతిశీలత కలిగిన ప్రాంతం. ఎన్ని ప్రయత్నాలు చేసినా తమిళనాడులో బీజేపీకి అడుగు మోపే అవకాశం చాలా కాలంగా చిక్కడం లేదు. జయలలిత మరణం తర్వాత ఆమె పార్టీ అన్నాడీఎంకేను లొంగదీసుకుని ఎన్డీఏ కూటమిలో చేర్చు కున్నా కూడా బీజేపీకి ఆశించిన ఫలితం రావడం లేదు. ఇప్పుడు రెండు ద్రవిడ పార్టీలను వెనక్కు నెట్టి దళపతి విజయ్ అత్యధిక స్థానాలు సాధించడంతో తమిళ రాజకీయాలు బీజేపీకి మరింత పజిల్‌గా మారాయి.పూర్తి మెజారిటీకి కేవలం 10 సీట్లు మాత్రమే తక్కువ గెలిచిన విజయ్, గవర్నర్ నిర్ణయం కోసం ఐదు రోజులుగా నిరీ క్షించవలసి వచ్చింది. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంల మద్దతు తర్వాత పూర్తి మెజారిటీకి కేవలం ఒకే ఒక్క సీటు తక్కువున్నప్ప టికీ, మూడుసార్లు గవర్నర్‌ను విజయ్ కలిసి శాసనసభలో తన మెజారిటీని నిరూపించుకుంటానని చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. చివరకు నాలుగోసారి శనివారం సాయంత్రం 121 మంది మద్దతుదారుల జాబితాతో, వివిధ పార్టీల మద్దతు లేఖలతో కలిసిన తర్వాత ఆయనకు ప్రమాణ స్వీకారం చేసే అనుమతి లభించింది. బీజేపీ వ్యూహం ప్రకారమే గవర్నర్ ఈ నాటకాన్ని నడిపారనే అభిప్రాయం జనసామాన్యంలో సహజంగానే వ్యాపించింది. తమిళగ వెట్రి కళగం (విజయ్ పార్టీ)తో కలిసి అన్నాడీఎంకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం తొలుత ఆ పార్టీ నాయకుడు పళని స్వామి ప్రయత్నాలు చేశారు. అది కుదరకపోవడంతో డీఎంకే, అన్నాడీఎంకే కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాద నతో ప్రయత్నాలు చేశారని వార్తలు వచ్చాయి. దీనికి స్టాలిన్ అంగీకరించలేదని తెలుస్తున్నది. బీజేపీ ఆశీస్సులు లేకుండా పళని స్వామి ఇటువంటి ప్రయత్నాలు చేస్తారని ఊహించలేము. కేంద్రంలో అధికారంలో ఉన్న తమ సహకారం లేకుండా రాజ కీయాలు నడపడం అంత తేలిక కాదని విజయ్ గ్రహించడం కోసమే బీజేపీ ఈ సాగదీత డ్రామాను నడిపించినట్టు కూడా మరో వాదన ఉన్నది.పళని స్వామి ప్రయత్నాలేమో గానీ, ఆయన పార్టీకే ఎసరు పెట్టే పరిణామాలు శనివారం నాడు జరిగాయి. ఆయన నిర్వ హించిన పార్టీ ఎమ్మెల్యేల సమావేశానికి ఆరుగురు గైర్హాజర య్యారు. అన్నాడీఎంకేలో మరో సీనియర్ నాయకుడు ఆర్వీ షణ్ముగం నాయకత్వంలో 36 మంది ఎమ్మెల్యేలు సమావేశ మయ్యారనే వార్తలు వెలువడ్డాయి.

# ఇది జ్యుడీషియల్ యారగన్సీ కాదా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపించే బిల్లులను ఆమోదించడానికి గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు ఉండాలా? వద్దా? అన్న విషయంలో గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పుతో తాత్కాలికంగా తెరపడింది. గవర్నర్లు, రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించజాలదని చెబుతూనే... బిల్లుల ఆమోదంలో అసాధారణ జాప్యం జరిగినప్పుడు పరిమిత స్థాయిలో న్యాయస్థానం జోక్యం చేసుకోవచ్చునని తాజా తీర్పులో పేర్కొన్నారు. దీంతో కర్ర విరగలేదు-- పాము చావలేదు అన్నట్టుగా వ్యవహారం తయారైంది. బిల్లుల ఆమోదంలో కొంత మంది గవర్నర్లు రాజ్యాంగ స్ఫూర్తితో వ్యవహరించడం లేదన్న కారణంగా ఈ అంశంపై చాలాకాలంగా వివాదం నెలకొంది. రాష్ట్రాలలో స్వపక్షం అధికారంలో ఉన్నప్పుడు ఒకలా -- ప్రతిపక్షం అధికారంలో ఉన్నప్పుడు మరోలా గవర్నర్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది. గవర్నర్ల వ్యవస్థ దుర్వినియోగమవుతోందని, ఆ వ్యవస్థను రద్దు చేయాలని కూడా ప్రతిపక్షాలు చాలా సందర్భాలలో డిమాండ్‌ను లేవనెత్తాయి. ఈ నేపథ్యంలోనే తమిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్ర గవర్నర్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దానిపై గవర్నర్లతోపాటు రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది. దీనిపై అభ్యంతరం తెలుపుతూ రాష్ట్రపతి కార్యాలయం 14 ప్రశ్నలను సుప్రీంకోర్టుకు సంధించింది. కేంద్రం కూడా గొంతు కలిపింది. ఫలితమే రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పు! మన న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో పరిణతి ప్రదర్శిస్తుండగా, మరికొన్ని సందర్భాలలో దూకుడుగా వ్యవహరిస్తోంది. కొన్ని కేసుల విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలు 'జ్యుడీషియల్ యారగన్సీ'ని తలపిస్తున్నాయి. తాజా తీర్పుతో గవర్నర్లు--రాష్ట్రాలకు మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉంటాయి.ఏ విషయంలోనైనా 'గడువు' అనేది ఉండాలన్నది జనాభిప్రాయం. మనం రోగాలకు వాడే మందులకు కూడా గడువు ఉంటుంది కదా! కాలమాన పరిస్థితులను బట్టి ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయి. అలాంటప్పుడు వాటిని నిరవధికంగా పెండింగ్‌లో పెడితే ప్రజలకు ప్రయోజనం ఉండదు కదా! సరైన సమయంలో సరైన మందు వాడినప్పుడే రోగం నయమవుతుంది. రాజ్యాంగం ప్రకారం గవర్నర్లకు--రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేకపోవచ్చు. అలాగని ఎవరికి వారు చేతులు ముడుచుకొని ఉండిపోతే ప్రజా ప్రయోజనాలు ఏంకావాలి? రాజ్యాంగ వ్యవస్థలలో భాగమైన రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేని పక్షంలో... అదే రాజ్యాంగంలో మరో భాగమైన లెజిస్లేచర్ విషయంలో మరోరకంగా ఉత్తర్వు ఎలా ఇవ్వగలరు? తమకు అధికారం లేదని చెప్పడం వరకు ఆక్షేపణ ఉండదు కానీ, అదే సమయంలో ప్రస్తుత సమస్యను అధిగమించడానికి పార్లమెంటులో చట్టం చేయాలని లేదా రాజ్యాంగ సవరణ చేయాలని సుప్రీంకోర్టు సూచించి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. దీనివల్ల బాధిత పక్షానికి ఎంతో కొంత ఉపశమనం లభించి ఉండేది. 'గడువు' అనేది ఒక అనివార్యంగా ఉండాలా? లేదా? అన్నది ఎప్పుడు తేలాలి? వాహనాల వినియోగానికి కూడా గడువు విధిస్తున్నాము కదా! కాలం చెల్లిన ఎన్నో చట్టాలను ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రద్దు చేసింది కదా! అదే విధంగా గవర్నర్లకు, రాష్ట్రపతికి గడువు విధిస్తూ చట్టం చేయవచ్చు కదా! ఈ విషయంలో సుప్రీంకోర్టు మౌనంగా ఉన్నందునే రాజకీయ పార్టీలు సహజంగానే ఆ అంశం జోలికి వెళ్లవు. ఇదే సుప్రీంకోర్టు కొద్ది రోజుల క్రితం పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడానికి తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు గడువు ఎలా విధించింది? స్పీకర్లు రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన వ్యవస్థలకు అధిపతులే కదా? గవర్నర్లు, ఆ మాటకొస్తే న్యాయమూర్తులకు జీతభత్యాలు చెల్లించాలన్నా అవే చట్టసభలు ఆమోదించాలి కదా! తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు గడువు విధించడంతో అయిపోలేదు. ఈ అంశంపై విచారణకు వచ్చిన కోర్టు ధిక్కరణ పిటిషన్ సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు జ్యుడీషియల్ యారగన్సీని గుర్తుకు తెస్తున్నాయి. 'మా ఆదేశాలు అమలు చేస్తారా లేదా? కొత్త సంవత్సరం రోజున ఎక్కడ ఉండాలో... అంటే జైల్లో ఉంటారో బయట ఉంటారో తేల్చుకోండి' అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ఉద్దేశించి కఠినంగా వ్యాఖ్యానించింది. గవర్నర్‌కు గడువు విధించే అధికారం లేనప్పుడు లెజిస్లేచర్ అధిపతికి గడువు విధించడంతోపాటు కోర్టు ధిక్కారం కింద జైలుకు పంపే అధికారం న్యాయ వ్యవస్థకు ఉంటుందా? అన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది.వాస్తవానికి, ఫిరాయింపులకు పాల్పడిన వారిపై స్పీకర్లు ఫలానా గడువులోపే చర్య తీసుకోవాలని పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో లేదు. అలా చట్టంలో గడువు విధించకపోతే సదరు చట్టం చేసిన లక్ష్యం ఎలా నెరవేరుతుందని ప్రశ్నించాల్సిన సుప్రీంకోర్టు... ఇప్పుడు తెలంగాణ స్పీకర్‌కు తనకు తానుగా గడువు విధించింది. ఫిరాయింపులు, సభ్యుల రాజీనామాల విషయంలో సభాపతులు ఎడతెరిపిలేకుండా తాత్సారం చేస్తున్నారు. చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. సదరు లొసుగులను అధిగమించే చర్యలకు ఉపక్రమించాల్సిన సుప్రీంకోర్టు మౌనంగా ఎందుకు ఉంటోందో తెలియదు. ఫిరాయింపుల వ్యవహారం ప్రహసనంలా మారిందన్నది ప్రజాభిప్రాయం. చట్టం చేసిన లక్ష్యం నెరవేరాలంటే గడువు ఉండాలి. ఆ మేరకు పార్లమెంటుకు సర్వోన్నత న్యాయస్థానం సూచించి ఉండాల్సింది. అలా కాకుండా ఒక్కో కేసు విషయంలో ఒక్కోలా తీర్పులు ఇస్తూ పోతుండటం వల్ల న్యాయ వ్యవస్థపై గౌరవం తగ్గుతుంది. రాజ్యాంగం ప్రకారం చట్టసభల ప్రిసైడింగ్ అధికారులకు కూడా రక్షణ ఉంటుంది. అయినప్పటికీ... చర్య తీసుకుంటారా? జైలుకు వెళ్లడానికి సిద్ధపడతారా? అని న్యాయస్థానం హూంకరించింది. ఇదొక రకంగా పరిధిని అతిక్రమించడమే. నిజంగా ఆ పరిస్థితే వస్తే తెలంగాణ శాసనసభ స్పీకర్‌ను జైలుకు పంపగలరా? అదే జరిగితే సదరు ఆదేశాలు ఇచ్చిన న్యాయమూర్తిపై శాసనసభ కూడా చర్యలకు ఉపక్రమిస్తే పరిస్థితి ఏమిటి? అందుకే రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన వ్యవస్థలు తమ పరిధులకు లోబడి హుందాగా వ్యవహరించాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. ఎవరికి వారు తామే గొప్ప అనుకుంటే రాజ్యాంగపరమైన ప్రతిష్టంభన ఏర్పడదా? నాలుగు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి ప్రతిష్టంభనే ఏర్పడింది.రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థల మధ్య సున్నితమైన లక్ష్మణ రేఖ ఉంటుంది. రాజ్యాంగ నిర్మాతల అభిమతం అదే. అయితే, ఇటీవలి కాలంలో కేసుల విచారణ సందర్భంగా న్యాయ వ్యవస్థలోని కొందరు తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. చివరకు అవేమీ తీర్పులో భాగంగా ఉండవు. అయితే.. అలాంటి వ్యాఖ్యలు, అభిప్రాయాలు వెలువడినప్పుడు అవన్నీ న్యాయస్థానాల తీర్పులు, ఆదేశాలుగానే ప్రజలు పరిగణిస్తున్నారు. కోర్టు ధిక్కార కేసులలో కూడా అరుదైన సందర్భాలలో మాత్రమే సంబంధిత అధికారులను పిలిపించాలి కానీ, చీటికీ మాటికీ కాదని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ, ఆచరణలో మరోలా జరుగుతోంది. మిగతా వ్యవస్థలతో పోల్చితే సామాన్య ప్రజలు ఇప్పటికీ న్యాయస్థానాల మీదనే నమ్మకం ఎక్కువ పెట్టుకుంటున్నారు. అయితే, కొంతమంది న్యాయమూర్తులు కేసు మెరిట్స్‌తో సంబంధం లేకుండా వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించడం ఇప్పుడొక సమస్యగా మారుతోంది. దీనివల్ల న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో ప్రజల మన్ననలను పొందుతుండగా, మరికొన్ని సందర్భాలలో ఆత్మరక్షణలో పడుతోంది. ఇప్పుడు మళ్లీ గడువు విషయానికి వద్దాం! ఏ విషయంలో అయినా గడువు అనేది అవసరమని అందరూ అంగీకరిస్తున్నారు. 'గవర్నర్‌కు గడువు విధిస్తూ చట్టం చేయండి లేదా రాజ్యాంగాన్ని సవరించండి' అని పార్లమెంటును సర్వోన్నత న్యాయస్థానం చొరవ తీసుకుని కోరితే ప్రజలు కూడా హర్షిస్తారు కదా? పార్టీ ఫిరాయింపుల విషయంలో కూడా ఫలానా గడువులోగా చర్యలు తీసుకునేలా చట్టాన్ని సవరించాలని సూచిస్తే ఎవరు మాత్రం అభ్యంతరం చెబుతారు? ఇలాంటి విషయాలలో తమకు అధికారం లేదని న్యాయ వ్యవస్థ అభిప్రాయపడితే చేయగలిగిందేమీ లేదు. అలా అయితే కేసుల విచారణ సందర్భంగా చట్టం, రాజ్యాంగం సమ్మతించని వ్యాఖ్యలు, అభిప్రాయాలు ఎలా వెలిబుచ్చుతారు? అన్న ప్రశ్న వస్తోంది. దిక్కులేని వాడికి దేవుడే దిక్కు అంటారు. మిగతా వ్యవస్థల వద్ద న్యాయం జరగనప్పుడు ప్రజలు అంతిమంగా న్యాయ వ్యవస్థ తలుపునే తడతారు కదా! అధికారం ఉన్నా లేకపోయినా న్యాయ వ్యవస్థకు బాధ్యత ఉండకపోతుందా? ఫలానా సమస్యను అధిగమించడానికి చట్టాన్ని చేయవచ్చునని గతంలో కొన్ని సందర్భాలలో సూచించారు కదా? రాజకీయ పార్టీలు బడ్జెట్‌లో సింహభాగాన్ని ఓట్ల కొనుగోలు కోసం తాయిలాల కింద పంచిపెడుతున్న విషయంలో కూడా ఈ దేశ ప్రజలు న్యాయ వ్యవస్థపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. గడువు ఉన్నప్పుడే ఎవరైనా బాధ్యతగా వ్యవహరిస్తారు. రాజ్యాంగాన్ని ఎడాపెడా రాజకీయ అవసరాలకోసం సవరించిన ఈ దేశంలో గవర్నర్లయినా, స్పీకర్లయినా వారందరికీ గడువు విధిస్తూ సవరణ చేయలేమా? ఈ గడువు అనేది లేకపోతే వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోతుంది. న్యాయ వ్యవస్థకు కూడా ఇదే మాట వర్తిస్తుంది.న్యాయ స్థానాలలో కేసుల పరిష్కారం విషయంలో అంతులేని జాప్యం జరుగుతోంది. ఇందులో కొన్నింటి విషయంలో సహేతుక కారణాలు ఉండగా, చాలా సందర్భాలలో చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకొని నేరస్థులు చట్టంతో, న్యాయస్థానాలతో చెలగాటం ఆడుతున్నారు. వంద మంది నేరస్థులు తప్పించుకున్నా ఫర్వాలేదుగానీ ఒక్క అమాయకుడు శిక్షకు గురి కాకూడదన్న సూక్తి వినడానికి బాగానే ఉంటుంది. ఆచరణలోనే ఇది నవ్వులపాలవుతోంది. సాదాసీదా నేరస్థుల విషయంలో జాప్యం జరిగినా ఫర్వాలేదుగానీ రాజకీయాలలోకి వచ్చిన నిందితులు, నేరస్థుల విషయంలో అంతులేని జాప్యం జరిగితే సమాజం నష్టపోతుంది. కేసుల పరిష్కారంలో ఏళ్లూ పూళ్లూ పట్టడం వల్ల నిందితులు అధికారంలోకి కూడా వస్తున్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు తీసుకొనే చర్యలకు ఎవరు బాధ్యత వహిస్తారు? బహుశా ఈ కారణంగానే కాబోలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన కొందరు ఆర్థిక నేరాలు, క్రిమినల్ నేరాలతో సంబంధం ఉన్న ప్రజాప్రతినిధులపై కేసుల విచారణను ఏడాదిలోగా పూర్తి చేయాలని తీర్పు ఇచ్చారు. ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణకు గడువు ఉండాలనే కదా ఇటువంటి ఉత్తర్వులు ఇచ్చింది! అయితే, దురదృష్టవశాత్తు ఈ ఆదేశాలు ఏవీ అమలు కావడం లేదు. చట్టంలోని లొసుగులే అందుకు కారణమైతే వాటిని సవరించాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించలేదా? కాలానుగుణంగా ఎన్నో చట్టాలను సవరించుకున్నాం. కొత్త చట్టాలను చేసుకుంటున్నాం. ప్రజాప్రతినిధులపై విచారణ త్వరితగతిన పూర్తి కావాలన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన వారి ఆదేశాలకే దిక్కు లేకపోతే ఎలా? ఈ కారణంగా న్యాయ వ్యవస్థ విశ్వసనీయత దెబ్బతినదా? తీవ్రమైన నేరాలు జరిగినప్పుడు ప్రజల్లో కలిగే ఆగ్రహావేశాలను చల్లార్చడం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి సత్వరమే శిక్షలు పడేలా చేస్తున్నారు కదా? ప్రజాప్రతినిధులపై ఉన్న కేసులలో కూడా శీఘ్ర పరిష్కారం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఎందుకు ఏర్పాటు చేయకూడదు? ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విషయమే తీసుకుందాం. ఆయన దాదాపు పదమూడేళ్లుగా బెయిల్ మీదే ఉన్నారు. మధ్యలో ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన నిర్ణయాల వల్ల రాష్ట్రం నష్టపోయిందని భావించడం వల్లనే గత ఎన్నికల్లో ఆయనను ప్రజలు పదకొండు సీట్లకే పరిమితం చేశారు. ఆయనపై నమోదైన అవినీతి కేసులలో కనీసం విచారణ కూడా ప్రారంభం కాలేదు. గడువు లేకపోవడం వల్లనే కదా ఇలా జరుగుతోంది. విచారణ పూర్తి చేసి ఆయన నిర్దోషి అని తేల్చితే ఎవరికీ అభ్యంతరం ఉండదు కదా! పుష్కర కాలం దాటినా జగన్‌రెడ్డి ఆర్థిక నేరస్థుడో కాడో తేల్చుకోలేని స్థితిలో ప్రజలు ఉండటం ఏమిటి? ఆయన దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్లకు కూడా అతీగతీ లేదు. ఫలితంగా జగన్ వంటి వారు చట్టంతో చెలగాటమాడుతున్నారు.ఎట్టకేలకు ఆరేళ్ల తర్వాత జగన్‌రెడ్డి సీబీఐ కోర్టు ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా చోటుచేసుకున్న హైడ్రామా విషయం తర్వాత చర్చించుకుందాం! కోర్టు అనుమతితో విదేశాలకు వెళ్లిన జగన్‌రెడ్డి కోర్టుకు తెలిపిన ఫోన్ నంబర్లలో అందుబాటులో లేరని సీబీఐ న్యాయస్థానానికి ఫిర్యాదు చేసింది. దీనిపై ఆయనను ఈ నెల 20న కోర్టుకు హాజరు కావలసిందిగా సీబీఐ కోర్టు ఆదేశించింది. విధిలేని పరిస్థితిలో ఆయన కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోర్టులో జరిగింది తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. నిందితులు ఎవరైనా వారికోసం కేటాయించిన స్థానంలో న్యాయమూర్తి ఎదుట నిలబడి ఉండాలి.

## 25 లక్షలకుమించి ఉద్దేశపూర్వక డిఫాల్టర్లపై లుక్కేయండి




బ్యాంకులకు రిజర్వు బ్యాంక్ సూచనఉద్దేశ పూర్వక ఎగవేతదారులకు రిజర్వు బ్యాంక్ మరో షాకిచ్చింది. ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న సెంట్రల్ బ్యాంక్ తాజాగా.. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు రూ.25 లక్షలు అంతకంటే ఎక్కువ మొత్తంలో ఉన్న అన్ని నిరర్థక ఆస్తుల ఖాతాల్లో ఉద్దేశ పూర్వక ఎగవేతదారుల అంశాన్ని పరిశీలించాలని మంగళవారం ప్రత్యేక సూచనలు చేసింది. ప్రస్తుతం రుణాలను తీసుకున్న వారు తిరిగి చెల్లింపులు జరపలేకపోతే వారిని ఉద్దేశపూర్వక డిఫాల్టర్‌గా ప్రకటించడం జరుగుతున్నది.రూ.25 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ రుణం తీసుకొని ఎగ్గొట్టిన వారు లేదా వీరికి గ్యారెంటీగా ఉన్నవారు కూడా విల్‌ఫుల్ డిఫాల్టర్‌గా గుర్తించనున్నారు. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల్లో ఉన్న అన్ని నిరర్థక ఆస్తుల ఖాతాలకు సంబంధించి తిరిగి రుణాలు ఆరు నెలల్లో చెల్లింపులు జరపకపోనటువంటి ఖాతాలను విల్‌ఫుల్ డిఫాల్టర్‌గా గుర్తించనున్నారు. వీటిని గుర్తించేటప్పుడు అంతర్గతంగా పరిశీలించిన తర్వాతనే ఆ ఖాతాలను ఎన్‌పీఏగా ప్రకటిస్తారు.

## లాభాల్లో దేశీయ సూచీలు
## 285 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్




రెండ్రోజులుగా తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొన్న దేశీయ సూచీలు బుధవారం లాభాల బాటపట్టాయి. కంపెనీలు ప్రకటిస్తున్న ఫలితాలు ఆశాజనకంగా ఉండడంతో మదుపర్లు అమ్మకాలపై ఆసక్తి చూపించారు. దీంతో సోమ, మంగళవారాల్లో ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ సూచీలు బుధవారం లాభాలను కళ్లజూశాయి.మీ వివాహ కలను నెరవేర్చుకోడానికి 40 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న కాకతీయ మ్యారేజెస్ లో ఇప్పుడు ప్రీమియం మెంబర్షిప్ ఉచితం.రెండ్రోజులుగా తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొన్న దేశీయ సూచీలు బుధవారం లాభాల బాటపట్టాయి. కంపెనీలు ప్రకటిస్తున్న ఫలితాలు ఆశాజనకంగా ఉండడంతో మదుపర్లు అమ్మకాలపై ఆసక్తి చూపించారు. దీంతో సోమ, మంగళవారాల్లో ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ సూచీలు బుధవారం లాభాలను కళ్లజూశాయి. రోజంతా లాభాల్లోనే కదలాడిన సెన్సెక్స్ 285 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. నిఫ్టీ 93 పాయింట్లు ఎగబాకింది.మంగళవారం ముగింపు (81, 455)తో పోల్చుకుంటే దాదాపు 200 పాయింట్ల లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో దాదాపు 400 పాయింట్లకు పైగా లాభపడి 81, 828 వద్ద ఇంట్రాడే హైని టచ్ చేసింది. చివరకు 285 పాయింట్ల లాభంతో 81, 741 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా అదే బాటలో పయనించింది. ఒక దశలో 140 పాయింట్లకు పైగా లాభపడింది. చివరకు 93 పాయింట్ల లాభంతో 24, 951 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్‌లో గ్రాన్యుయల్స్ ఇండియా, టాటా కమ్యూనికేషన్, ట్రెంట్, ఎస్ఆర్ఎఫ్ షేర్లు లాభాలు ఆర్జించాయి. ఇండియా మార్ట్, బిర్లా సాఫ్ట్, ఇండస్ టవర్స్, జేకే సిమెంట్ షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 367 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 54 పాయింట్లు ఎగబాకింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.72గా ఉంది.

## మీ వైఫై స్పీడ్ తక్కువుగా ఉందా.?
## ఇలా చేయండి పరిమితిలేని వేగాన్ని పొందండి




మీ స్మార్ట్ ఫోన్, టాబ్లెట్, స్మార్ట్ టీవీ ఇలా అనేక వాటి వినియోగంలో ఇంటర్నెట్ అవసరాన్ని పరిగణనలోకి తీసుకుంటే, వైఫై ఉపయోగం చాలా పెరిగింది.ప్రతి పరికరానికి సజావుగా పనిచేయడానికి వేగవంతమైన ఇంటర్నెట్ అవసరం. చాలా సార్లు వైఫై సరిగ్గా పని చేయక లేక మరేదో కారణంగా ఇంటర్నెట్ కనెక్టివిటీ సరిగా ఉండదు. ఒక్కొక్కసారి వెబ్ సైట్ తెరవడానికి కూడా చాలా సమయం పడుతుంది. వైఫై ఇంటర్నెట్ వేగం నెమ్మదిగా మారడానికి గల కారణాలను ఓసారి తెలుసుకుందాం.వైఫై ఇంటర్నెట్ వేగం మీ నుండి రూటర్ దూరంపై కూడా ఆధారపడి ఉంటుంది. మీరు రౌటర్ నుండి ఎంత దూరంలో ఉంటే ఇంటర్నెట్ వేగం అంత తక్కువగా ఉంటుంది. దీని కారణంగా మీరు కనెక్షన్ డ్రాప్ ను ఎదుర్కోవలసి రావచ్చు. ఇది కాకుండా చాలా పరికరాలను వైఫైకి కనెక్ట్ చేయడం రూటర్ పాతది కావడం వల్ల వేగం కూడా నెమ్మదిగా మారవచ్చు. మీరు అపార్ట్మెంట్ లేదా జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతంలో నివసిస్తుంటే వైఫై సిగ్నల్ లో ప్రబ్లామ్స్ ను ఎదురుకుంటారు. నెమ్మదిగా ఇంటర్నెట్ వేగం సమస్య విషయంలో మీరు రూటర్‌ను 15 సెకన్ల పాటు ఆఫ్ చేసి ఆపై దాన్ని మళ్లీ ఆన్ చేయాలి. ఇది వేగాన్ని ప్రభావితం చేయవచ్చు. వైరస్ లు మీ పరికరంలో ఇంటర్నెట్ వేగాన్ని కూడా నెమ్మదిస్తాయి. అటువంటి పరిస్థితిలో పరికరాన్ని యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌తో స్కాన్ చేయాలి. అలాగే డివైస్ ఆపరేటింగ్ సిస్టమ్, యాప్ లను ఎల్లప్పుడూ అప్డేట్ చేస్తూ ఉండండి. ఇంకా రూటర్ నుండి దూరంగా ఉన్నప్పుడు 5 బ్యాండ్ స్పీడ్‌ని ఉపయోగించడం మంచిది.పాత నెట్‌వర్క్ డ్రైవర్‌లు మీ పరికరాన్ని వైఫైకి కనెక్ట్ చేయడంలో సమస్యలను కలిగిస్తాయి. మీరు వాటిని మాన్యువల్‌గా లేదా డ్రైవర్ అప్డేటర్ సాఫ్ట్‌వేర్ సహాయంతో అప్డేట్ చేయవచ్చు. మీ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ అందించిన డిఫాల్ట్ డొమైన్ నేమ్ సిస్టమ్ (%ణచీూ%)ని ఇతర %ణచీూ% సెట్టింగ్ లకు మార్చడం ద్వారా మీరు ఇంటర్నెట్ వేగం, నెట్‌వర్క్ కనెక్టివిటీని మెరుగుపరచవచ్చు. వైఫైకి కనెక్ట్ చేయబడిన పెద్ద సంఖ్యలో పరికరాలను డిస్ కనెక్ట్ చేయడం ద్వారా కూడా మెరుగుదలను చేయవచ్చు.

## ప్రాంప్ట్' ఇంజినీర్లకు డిమాండ్.. భారీగా శాలరీ ప్యాకేజీలు

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యుగం ఇది. దానికి సంబంధించిన కోర్సులు చేసే వారికి ప్రస్తుతం భారీ డిమాండ్ ఉంది. ఏఐ ఆధారిత యాప్స్, సాఫ్ట్‌వేర్స్, ఛాట్ బాట్స్ తయారీకి ఆర్డర్లు వెల్లువెత్తుతున్నాయి.దీంతో ప్రముఖ ఐటీ కంపెనీలు ఏఐ నిపుణుల రిక్రూట్‌మెంట్‌ను చేపడుతున్నాయి. ప్రత్యేకించి ప్రాంప్ట్ ఇంజినీర్ జాబ్స్‌ను భర్తీ చేస్తున్నాయి. ఇంతకీ ఏమిటీ ఉద్యోగం ? దీనికి అప్లై చేసేందుకు అర్హతలు ఏమిటి ? వివరాలివీ..ఎవరు అర్హులు ?ప్రస్తుతం ప్రాంప్ట్ ఇంజినీర్లకు మంచి డిమాండ్ ఉంది. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, ఆంగ్ల భాషపై పట్టు ఉన్నవారు ఈ జాబ్స్‌కు అర్హులు. ప్రాంప్ట్ ఇంజినీర్లకు తొలుత ఏడాదికి రూ. 4 లక్షల దాకా వార్షిక వేతనం లభిస్తుంది. ప్రాంప్ట్ ఇంజినీర్ జీతం సగటున ఏడాదికి రూ.8 లక్షల నుంచి రూ. 13 లక్షల దాకా ఉంటుంది. ఏఐ సర్టిఫికేషన్ మెషీన్ లెర్నింగ్ సర్టిఫికేషన్ కలిగిన ఇంజినీర్లకు దాదాపు రూ. 20 లక్షల దాకా వార్షిక వేతనం ఉంటుంది.హైదరాబాద్ కోచింగ్ సెంటర్లపై సీఎం రేవంత్ దృష్టిప్రాంప్ట్ ఇంజినీర్స్ ఏం చేస్తారు ?ప్రాంప్ట్ ఇంజినీర్లు ఏఐ నుంచి అత్యంత కచ్చితమైన, అవసరమైన సమాచారం తెలుసుకునేందుకు అడగాల్సిన ప్రశ్నలు ఏమిటో గుర్తించాల్సి ఉంటుంది. హ్యూమన్ ఇంటెంట్, ఏఐ మోడల్ ఆర్కిటెక్చర్, ట్రైనింగ్ డేటా, టోకనైజేషన్ మోడల్?పై వీరికి అవగాహన ఉండాలి. నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్ఎల్‌పీ) టెక్నాలజీలోనూ స్కిల్ అవసరం. ఛాట్ జీపీటీ, గూగుల్ జెమిని, డాల్-ఈ వంటి ఏఐ మోడల్స్? గురించి తెలిసి ఉండాలి. అనలిటిక్స్ సమాచారాన్ని ప్రాంప్ట్ ఇంజినీర్లు అర్థం చేసుకోవాలి. ఏఐ ప్లాట్ ఫామ్స్ ప్రవర్తన, ప్రదర్శనను అంచనా వేసేందుకు ఇన్ పుట్స్, ఔట్ పుట్స్‌ను పర్యవేక్షిస్తుండాలి. పైథాన్ వంటి ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ తెలిసి ఉండాలి.

# మైక్రోసాఫ్ట్ 365 సర్వీసుల్లో సమస్యలు
# రెండు వారాల్లోనే రెండోసారి సాంకేతిక సమస్య




ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తాయి. మైక్రోసాఫ్ట్ 365 సర్వీస్‌లో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు అనేక మంది సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.జులై 30 సాయంత్రం సమయంలో ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు పనిచేస్తున్నట్లు తమ సోషల్ మీడియా అకౌంట్ ద్వారా వెల్లడించింది. జులై 19 న కూడా ఈ సమస్య తలెత్తింది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాలపై తీవ్ర ప్రభావం పడింది.ముఖ్యంగా విమాన సర్వీసులు రద్దు మరియు ఆలస్యంగా ప్రయాణించాయి. అయితే ఈ సమస్యను పరిష్కరించిన కొన్ని రోజుల అనంతరం మైక్రోసాఫ్ట్ కీలక ప్రకటన చేసింది. ఇదే తరహా సాంకేతిక సమస్య భవిష్యత్‌లోనూ ఎదురుకావచ్చని హెచ్చరించింది. ఇందుకు యూరోపియన్ కమిషన్ రూపొందించిన కొన్ని నిబంధనలు కారణమని ఆరోపించింది.ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ సేవలకు మరోసారి అంతరాయం కలిగింది. ఈ సమస్యపై వేదికగా స్పందించింది. వినియోగదారుల సహనానికి ధన్యవాదాలు తెలిపింది. సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామని, వీలైనంత వేగంగా చక్కదిద్దుతామని సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది.మైక్రోసాఫ్ట్ ఈ పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. సమస్యపై తమకు అవగాహన ఉందని, పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు 365 స్టాటస్ అకౌంట్ కూడా వెల్లడించింది. లో అవుట్‌లుక్ సహా ఇతర అప్లికేషన్‌లకు సంబంధించిన సమస్యలపై అనేక మంది యూజర్లు ఫిర్యాదు నేపథ్యంలో సంస్థ ఈ అంతరాయన్ని గుర్తించినట్లు తెలుస్తోంది.మైక్రోసాఫ్ట్‌లో ఈనెల 19న తలెత్తిన అంతరాయం కారణంగా ప్రపంచవ్యాప్తంగా విండోస్ వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫలితంగా కంప్యూటర్లు అకస్మాత్తుగా నిలిచిపోయాయి. ఈ సమస్యను బ్లూ స్క్రీన్ ఆఫ్ ఎర్రర్‌గా పేర్కొన్నారు.లో అప్‌డేట్ కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. దీంతో లక్షలాది మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే అదే రోజు మైక్రోసాఫ్ట్ ఈ సమస్యను పరిష్కరించింది.మైక్రోసాఫ్ట్‌లో ఇటీవల తలెత్తిన అంతరాయం కారణంగా సుమారుగా రోజంతా అనేక సంస్థలు తమ కార్యకాలాపాలను నిర్వహించలేకపోయాయి. అనేక విమానాల రద్దు సహా ఆలస్యంగా ప్రయాణాలను ప్రారంభించాయి. మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యపై అనేక మంది సైబర్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. క్రౌడ్ స్ట్రైక్ సంస్థ మాత్రం దీనిపై వివరణ ఇచ్చింది. విండోస్‌లో కేవలం సాంకేతిక అంతరాయం మాత్రమే తలెత్తిందని.. ఎటువంటి భద్రతా మరియు సైబర్ అటాక్ కాదని స్పష్టంచేసింది.మైక్రోసాఫ్ట్ గతవారం మరో కీలక ప్రకటన చేసింది. భవిష్యత్‌లో మరోసారి క్రౌడ్‌స్ట్రైక్ తరహా అంతరాయం తలెత్తే అవకాశం ఉందని, ఆ పరిస్థితి రాకుండా నిరోధించే అవకాశం లేదని మైక్రోసాఫ్ట్ చెబుతోంది. థర్డ్ పార్టీ విక్రేతలకు కూడా కెర్నల్ వెర్షన్ పూర్తి యాక్సెస్‌ను పొందేలా కొత్త నిబంధనను యూరోపియన్ కమిషన్ తీసుకొచ్చింది.అంటే మైక్రోసాఫ్ట్ ఇంజినీర్లకు ఉండే స్థాయిలోనే క్రౌడ్ స్ట్రైక్ వంటి థర్డ్ పార్టీ సంస్థల ఇంజినీర్లకు పూర్తి యాక్సెస్ ఉంటుంది. దీంతో భవిష్యత్‌లోనూ సాంకేతిక సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇంతలోనే రెండు వారాల్లోనే రెండోసారి సాంకేతిక సమస్య తలెత్తింది.

# బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు ఈ నగరాల్లో ట్రయల్ రన్




ప్రభుత్వ సంస్థ తన బీఎస్ఎన్ఎల్ 4 నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు వేగంగా పని చేస్తోంది. అదే సమయంలో జియో, ఎయిర్‌టెల్ 5జీ నెట్‌వర్క్‌ను అందిస్తున్నాయి. అయినప్పటికీ బీఎస్ఎన్ఎల్ ప్రభుత్వ టెలికాం కంపెనీని మార్చగల గొప్ప ఒప్పందాన్ని పొందింది. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్..ప్రభుత్వ సంస్థ తన బీఎస్ఎన్ఎల్ 4 నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు వేగంగా పని చేస్తోంది. అదే సమయంలో జియో, ఎయిర్‌టెల్ 5జీ నెట్‌వర్క్‌ను అందిస్తున్నాయి. అయినప్పటికీ బీఎస్ఎన్ఎల్ ప్రభుత్వ టెలికాం కంపెనీని మార్చగల గొప్ప ఒప్పందాన్ని పొందింది. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ కంపెనీ మొబైల్ టవర్‌ను ఉపయోగించి 5 సేవ అందించనుంది. ఇది జియో, ఎయిర్‌టెల్ కంపెనీల టెన్షన్‌ని మరింత పెంచబోతోంది. అలాగే, మొబైల్ వినియోగదారులు తక్కువ ధరలో హై స్పీడ్ డేటా, కాలింగ్ సౌకర్యాన్ని పొందవచ్చని భావిస్తున్నారు.మొదట ఈ నగరాల్లో..బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను ఉపయోగించి 5 సేవలను అందించడానికి సిద్ధమవుతున్న బీఎస్ఎన్ఎల్‌తో దేశీయ టెలికాం స్టార్టప్ కంపెనీ చర్చలు జరుపుతోంది. ఇందుకోసం ట్రయల్ సర్వీస్‌ను ప్రారంభించాలని కంపెనీ ప్లాన్ చేసింది. ఈ ట్రయల్ ఒకటి నుండి మూడు నెలల్లో ప్రారంభమవుతుంది. ఇది పబ్లిక్ కాని నెట్‌వర్క్‌లపై దృష్టి పెడుతుంది. ఈ ప్రాజెక్ట్ కింద బీఎస్ఎన్ఎల్ హోల్డింగ్ 700 బ్యాండ్‌ను మొదట ఉపయోగించబడుతుంది. ఈ 5 ట్రయల్ ఢిల్లీ, బెంగళూరు, చెన్నై వంటి ప్రదేశాలలో నిర్వహించనుంది.పన్ను చెల్లిస్తున్నారా? ఈ పని చేయండి..లేకుంటే డబుల్ ట్యాక్స్‌పే ప్రదేశంలో ట్రయల్‌విచారణ జరుగుతుంది5 ట్రయల్స్ నిర్వహించబడే ప్రదేశాలలో ఢిల్లీ, బెంగళూరు, చెన్నైలలోని ప్రముఖ ప్రదేశాలు ఉన్నాయి.కన్నాట్ ప్లేస్ ఢిల్లీప్రభుత్వ ఇండోర్ కార్యాలయం బెంగళూరుప్రభుత్వ కార్యాలయం బెంగళూరుసంచార్ భవన్ ఢిల్లీజేఎన్‌యూ క్యాంపస్ ఢిల్లీఐఐటీ ఢిల్లీఇండియా హాబిటాట్ సెంటర్ ఢిల్లీఎంచుకున్న ప్రదేశం గురుగ్రామ్ఐఐటీ హైదరాబాద్5 ట్రయల్‌కు బీఎస్ఎన్ఎల్ పూర్తి మద్దతును అందిస్తుంది. ఇందుకోసం స్పెక్ట్రమ్, టవర్లు, బ్యాటరీలు, విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కంపెనీ సిద్ధంగా ఉంది. వాయిస్ ఆఫ్ ఇండియన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఎంటర్‌ప్రైజెస్ ప్రకారం, పబ్లిక్ ఉపయోగం కోసం 5 ట్రయల్స్ అందించడానికి కంపెనీ సిద్ధంగా ఉంది. ఈ విషయమై బీఎస్ఎన్ఎల్ సీఎండీతో సమావేశమైంది.



# జనగణన పట్టదా
# కేంద్రాన్ని నిలదీసిన సోనియాగాంధీ

దేశంలోని జనాభాను లెక్కించే ప్రక్రియ 2021లో జరగాల్సి ఉండగా, ఇంతవరకూ జనగణన ను కేంద్రం చేపట్టలేదని, అసలు ఆ ఉద్దేశమే ఉన్నట్టు కనిపించడం లేదని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ అన్నారు. దీంతో దేశంలో ఇతమిత్థమైన జనాభా ఎంతో తెలియకుండా పోతుందన్నారు.మీ వివాహ కలను నెరవేర్చుకోడానికి 40 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న కాకతీయ మ్యారేజెస్ లో ఇప్పుడు ప్రీమియం మెంబర్షిప్ ఉచితం. దేశంలోని జనాభాను లెక్కించే ప్రక్రియ 2021లో జరగాల్సి ఉండగా, ఇంతవరకూ జనగణన ను కేంద్రం చేపట్టలేదని, అసలు ఆ ఉద్దేశమే ఉన్నట్టు కనిపించడం లేదని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ అన్నారు. జనాభాలెక్కల సేకరణలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యంతో దేశంలో ఇతమిత్థమైన జనాభా ఎంతో తెలియకుండా పోతుందన్నారు. దీనితో పాటు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద 12 కోట్ల మంది, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారు ఎలాంటి ప్రయోజనాలకు నోచుకోరని అన్నారు.న్యూఢిల్లీలో బుధవారంనాడు జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సోనియాగాంధీ మాట్లాడుతూ, 2021లో జనాభాలెక్కల సేకరణ జరగాల్సి ఉన్నప్పటికీ అలాంటి ఉద్దేశం ప్రభుత్వానికి లేదని చాలా స్పష్టంగా తెలుస్తోందన్నారు. తద్వారా దేశ జనాభా ఎంతనేది తెలియకుండా పోతుందని, దీనివల్ల జాతీయ ఆహార భద్రతా చట్టం-2013 కింద ఎస్సీ, ఎస్టీలతో సహా 12 కోట్ల మందికి ఎలాంటి లబ్ధి చేకూరదన్నారు.వయనాడ్ మృతులకు సంతాపంవయనాడ్ విలయంలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు సోనియాగాంధీ సంతాపం తెలిపారు. ఇది హృదయ విదారక ఘటన అని, ఆ రాష్ట్రంలోని మన మిత్రులంతా బాధితులకు సాయం అందిస్తున్నారని చెప్పారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ వరద బాధితులకు సానుభూతి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలతో పాటు, నిర్వహణాలోపాలతో వరుస రైలు ప్రమాదాల్లో అనేక మంది మృత్యువాత పడుతున్నారని, బాధిత కుటుంబాల పరిస్థితి తమను కలిచివేస్తోందని అన్నారు.

### బడ్జెట్‌లో రైతులు, యువతను విస్మరించారు..

కేంద్ర బడ్జెట్ 2024-25లో రైతులు, యువత డిమాండ్లను పట్టించుకోలేదని, పలు కీలక రంగాలకు కేటాయింపుల్లో న్యాయం జరగలేదని సోనియాగాంధీ అన్నారు. నిరుద్యోగిత, ద్రవ్యోల్బణంతో కోట్లాది మంది ప్రజానీకం అతలాకుతలమవుతున్నారని, వాటి విషయం బడ్జెట్‌లో పట్టించుకోలేదని విమర్శించారు.జాతీయ భద్రత, జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడులపై సోనియాగాంధీ మాట్లాడుతూ, ఉగ్రదాడుల్లో పెద్ద సంఖ్యలో భద్రతా సిబ్బంది, పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇందుకు భిన్నంగా జమ్మూకశ్మీర్‌లో అంతా బాగుందంటూ మోదీ ప్రభుత్వం చెప్పుకొంటోందని అన్నారు. గత కొద్ది వారాలుగా ఒక్క జమ్మూ ప్రాంతంలోనే 11 ఉగ్రదాడి ఘటనలు జరిగాయన్నారు. మణిపూర్‌లోనూ పరిస్థితిలో పరిస్థితి కూడా మెరుగుపరడలేదని చెప్పారు. ప్రధాని ప్రపంచం మొత్తం తిరుగుతారే కానీ మణిపూర్ వెళ్లేందుకు, సాధారణ పరిస్థితి నెలకొల్పేందుకు మాత్రం ఇష్టపడటం లేదని విమర్శించారు.

### నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు...

మరి కొద్ది నెలల్లో నాలుగు రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయని, లోక్‌సభ ఎన్నికలో చేకూరిన బలం, సాధించిన విజయాల ప్రేరణతో మనమంతా ముందుకు వెళ్లాలని సోనియాగాంధీ పార్లమెంటు పార్టీ సమావేశంలో దిశానిర్దేశం చేశారు. మితిమీరిన ఆత్మవిశ్వాసం మాత్రం ఉండకూడదని అన్నారు. పార్టీ పనితీరు బాగుంటే లోక్‌సభ ఎన్నికల ట్రెండ్స్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ పునరావృతమవుతాయని తాను కచ్చితంగా చెప్పగలనని అన్నారు. జాతీయ రాజకీయాల్లో మార్పు సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్లో
# ఏముంటుంది దానికెందుకంత ప్రాధాన్యం




ఇటీవల కాలంలో క్రెడిట్ కార్డు వినియోగం గణనీయంగా పెరిగింది. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రెడిట్ కార్డును కలిగి ఉంటున్నారు. దాని ద్వారా కలిగే ఆర్థిక వెసులుబాటుతో పాటు రివార్డులు, క్యాష్ బ్యాక్ లు కూడా వీటి వినియోగం పెరగడానికి దోహదం చేస్తున్నాయి. గత ఐదేళ్ల కాలంలో చెలామణీలో ఉన్న క్రెడిట్ కార్డుల సంఖ్య రెండింతలైందని ఆర్థిక సంస్థలు నివేదిస్తున్నాయి. ప్రస్తుతం దాదాపు 100 మిలియన్లకు పైగా క్రెడిట్ కార్డులు వినియోగంలో ఉన్నట్లు చెబుతున్నారు. ఎంత విస్తృతంగా క్రెడిట్ కార్డుల వినియోగం పెరుగుతుందో.. అంతే స్థాయిలో మోసాలు పెరుగుతున్నాయి. మరో వైపు క్రెడిట్ కార్డును ఎలా వాడాలో అర్థం చేసుకోలేని కొంత మంది వినియోగదారులు చేసే తప్పుల వల్ల కూడా నష్టపోవాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇటువంటి ప్రమాదాల నుంచి తప్పించుకోవాలంటే.. ఉపయోగపడే ఏకైక అస్త్రం క్రెడిట్ కార్డు స్టేట్ మెంట్. ప్రతి నెలా ఆయా బ్యాంకులు వినియోగదారులకు ఈ స్టేట్ మెంట్ ను అందిస్తాయి. దీనిని సక్రమంగా చూసుకోవడం ద్వారా లోపాలను గుర్తించడంతో పాటు మోసాన్ని నిరోధించేందుకు మంచి ఆరోగ్యకరమైన ఆర్థిక ప్రొఫైల్ ను నిర్వహించడంలో మీకు సహాయపడుతుంది. ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డు స్టేట్ మెంట్లో చూసుకోవాల్సిన అంశాలు ఏమిటి? తెలుసుకుందాం రండి..క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ అంటే ఏమిటి?క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ అనేది క్రెడిట్ కార్డ్ జారీచేసేవారు అందించే నెలవారీ సారాంశం. ఇది ఆ కార్డుపై నిర్దిష్ట బిల్లింగ్ వ్యవధిలో చేసిన అన్ని లావాదేవీలను వివరిస్తుంది. ఈ పత్రం ఆర్థిక నిర్వహణకు కీలకమైనది. ఎందుకంటే కార్డ్ హోల్డర్‌లు వారి ఖర్చు అలవాట్లను అర్థం చేసుకోవడం, చెల్లింపులను ట్రాక్ చేయడం, ఏవైనా వ్యత్యాసాలు లేదా అనధికార ఛార్జీలను గుర్తించడంలో సహాయపడుతుంది.ఈ అంశాలను తనిఖీ చేయండి..క్రెడిట్ కార్డు స్టేట్ మెంట్లో తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాల్సిన అంశాలు కొన్ని ఉన్నాయి. అవేంటంటే..స్టేట్‌మెంట్‌లో జాబితా చేసిన అన్ని ఛార్జీలు, లావాదేవీలను ధ్రువీకరించండి. ఏదైనా అనధికార లావాదేవీలు లేదా బిల్లింగ్ మొత్తాలలో లోపాలు ఉన్నాయా అనే విషయం గురించి తనిఖీ చేయండి.మీరు స్టేట్‌మెంట్‌లోని ప్రతి ఎంట్రీని గుర్తించండి. ఏవైనా అనుమానాస్పద లావాదేవీలు ఉంటే వాటిని బ్యాంకు అధికారులకు నివేదించండి. అది మోసాలను నిరోధించడంలో సహాయపడుతుంది.చెల్లింపు గడువు తేదీ, బకాయి కనీస మొత్తాన్ని గమనించండి. గడువు తేదీలోపు కనీసం కనిష్టాన్ని చెల్లించడం వల్ల ఆలస్య రుసుములను నివారించవచ్చు. ఇది మీ క్రెడిట్ స్కోర్‌ను నిర్వహించడంలో సహాయపడుతుంది. మీరు మీ చెల్లింపులను సకాలంలో చేసినట్లు నిర్ధారించుకోండి.మీరు విదేశాల్లో మీ కార్డ్‌ని ఉపయోగించినట్లయితే లేదా విదేశీ కరెన్సీలలో కొనుగోళ్లు చేసినట్లయితే, విదేశీ లావాదేవీల రుసుములను తనిఖీ చేయండి. అవి మీ ఖర్చులకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించుకోండి.వడ్డీ రేట్లు లేదా ఇతర ముఖ్యమైన అప్‌డేట్‌లలో మార్పులను ప్రకటించడానికి బ్యాంకులు తరచుగా క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ చివరిలో సందేశాల విభాగం లేదా ఫుట్‌నోట్‌లను ఉపయోగిస్తాయి. మీరు మీ స్టేట్‌మెంట్‌లో అలాంటి సందేశాలు ఏమైనా ఉన్నాయేమో చూసుకోండి.మీ క్రెడిట్ పరిమితి, అందుబాటులో ఉన్న క్రెడిట్‌పై ఓ కన్ను వే ఉంచండి. ఈ సమాచారం మీ ప్రస్తుత వినియోగ నిష్పత్తిని అర్థం చేసుకోవడంలో మీకు సహాయపడుతుంది.మీరు యుటిలిటీ బిల్లులు చెల్లించడానికి లేదా ప్రభుత్వ చెల్లింపులు చేయడానికి మీ క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించినట్లయితే, ఏవైనా సౌకర్యాల రుసుములను తనిఖీ చేయండి.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com